www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 4 సంచిక -143 ఆదివారం 6 సెప్టెంబర్ 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు 8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## కోల్ గ్యాసిఫికేషన్ స్కీమ్‌వార్తల్లో నిజం లేదు

: పుకార్లను కొట్టిపారేసిన కేంద్రం

ఆరోపణలను ఖండించిన కేంద్ర బొగ్గు గనుల మంత్రిత్వ శాఖ

ఇప్పటికే టీఎఫ్ఎల్, ఎన్‌టీపీసీల నుంచి దరఖాస్తులు వచ్చాయని వెల్లడి

2030 నాటికి 100 మిలియన్ టన్నుల బొగ్గు గ్యాసిఫికేషన్ లక్ష్యం



**ఢిల్లీ సెప్టెంబర్:05 (ప్రజావినికిడి):** దేశంలో కోల్ గ్యాసిఫికేషన్ పథకానికి ఆదరణ కరవైందంటూ వస్తున్న కథనాలను కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. రూ. 37,500 కోట్ల ప్రోత్సాహకాలతో కూడిన ఈ పథకానికి ఒక్క దరఖాస్తు **మిగతా 2లో...**

## ఢిల్లీ పోలీసులపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం

జంతర్ మంతర్ వద్ద పోలీసుల లాఠీఛార్జ్ తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది:

విద్యార్థులు, నిరసనకారులపై బలప్రయోగాన్ని తప్పుపట్టిన సుప్రీంకోర్టు

నిరసన తెలిపే హక్కు రాజ్యాంగబద్ధమైనదని వ్యాఖ్య

బాధ్యులైన అధికారుల తీరుపై నివేదిక సమర్పించాలని ఆదేశం



**ఢిల్లీ సెప్టెంబర్:05(ప్రజావినికిడి):** ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులు, నిరసనకారులపై ఢిల్లీ పోలీసులు జరిపిన తీవ్ర లాఠీఛార్జ్, బలప్రయోగాన్ని అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీవ్రంగా తప్పుపట్టింది. **మిగతా 2లో...**



## మిస్ వరల్డ్ 2026.. విజేతగా డొమినికన్ అమ్మాయి జోహెర్రీ మోలా డొమింగ్వెజ్

వియత్నాంలో జరిగిన 73వ ప్రపంచ సుందరి పోటీలు


భారత్ అందాలభామ నికితా పోర్వాల్‌కు టాప్ 20లో చోటు దక్కని వైనం

టాప్ 40లో స్థానం సంపాదించి సరిపెట్టుకున్న నికిత

మలేసియా, స్పెయిన్ సుందరీలకు రన్నరప్ స్థానాలు

**ఢిల్లీ సెప్టెంబర్:05 (ప్రజావినికిడి):** వియత్నాం వేదికగా అట్టహాసంగా జరిగిన 73వ మిస్ వరల్డ్ 2026 పోటీలు ముగిశాయి. ఈ ప్రతిష్ఠాత్మక కిరీటాన్ని డొమినికన్ రిపబ్లిక్‌కు చెందిన జోహెర్రీ మోలా డొమింగ్వెజ్ గెలుచుకుంది. స్పెయిన్‌కు**మిగతా 2లో...**

# బీఆర్ఎస్ కోటలపై దండయాత్రే




సిరిసిల్ల, సిద్దిపేటలో కాంగ్రెస్ జెండా పాతుతాం

కేసీఆర్ సభకు రా..లేదా గౌరవంగా రాజీనామా చేయి

నేను ఉన్నంతకాలం ఆ పార్టీని ఎదగనివ్వ..

వెయ్యి రోజుల ప్రగతి పాలన సభలో సీఎం రేవంత్‌రెడ్డి

నకిరేకల్ లో భారీ బహిరంగ సభ

**నల్లగొండ సెప్టెంబర్:05 (ప్రజావినికిడి):** 'ప్రతిపక్షనేత కే చంద్రశేఖరరావు (కేసీఆర్) శాసనసభకు రాడ లేకుంటే గౌరవంగా పదవికి రాజీనామా చేయిడగజ్వేల్‌లో తేల్చుకుందాం' అని సీఎం ఏ రేవంత్‌రెడ్డి సవాలు విసిరారు. "మీరు రాయి విసిరితే.. మేము ఆ రాయితోనే సమాధానం చెబుతాండ మీ సంస్కారం ఏంటో నా సంస్కారం ఏంటో కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు కలిసి అసెంబ్లీకి రావాలి. అక్కడే చూసుకుందాం. రైతులు, నిరుద్యోగులు, మహిళలు, విద్య, సంక్షేమం సహా అన్ని అంశాలపై వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో **మిగతా 2లో...**

## భవాని బోంపెల్లికి నేషనల్ టీచర్ అవార్డు

విద్యార్థులకు సులభతర బోధన పద్ధతులకు గాను వరించిన పురస్కారం

ఢిల్లీలో రాష్ట్రపతి ముర్ము చేతుల మీదుగా అందజేత

రాజ్యాంగంలోని సమాన అవకాశాల సాకారానికి విద్యే ప్రధాన సాధనం : రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



**న్యూఢిల్లీ సెప్టెంబర్:05 (ప్రజావినికిడి):** తెలంగాణ కామారెడ్డికి చెందిన ఉపాధ్యా యురాలు భవాని బొంపెల్లి ప్రతిష్ఠాత్మకమైన 'నేషనల్ టీచర్స్ అవార్డు-2026'ను అందుకున్నారు. చిన్నారులకు చదువును ఆనందంగా మార్చడంతో పాటు బాలికల భద్రతపై ఆమె వినూత్న పద్ధతుల్లో అవగాహన కల్పిస్తోన్న ఆమెకు రాష్ట్రపతి ద్రౌపది **మిగతా 2లో...**


## ఇక రాజకీయాల నుంచి తప్పుకుంటా..

వచ్చే ఎన్నికల్లో పోటీ చేయను: అయ్యన్నపాత్రుడు

రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటున్నట్టు అయ్యన్న ప్రకటన

వయసు పైబడటం వల్ల విశ్రాంతి తీసుకోవాలనుకుంటున్నానని వెల్లడి

ఈ మూడేళ్ల కాలంలో తన నియోజకవర్గంలో అభివృద్ధి పనులు పూర్తి చేస్తానన్న అయ్యన్న



**అమరావతి సెప్టెంబర్:05 (ప్రజావినికిడి):** ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సంచలన ప్రకటన చేశారు. తాను ఇకపై రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటున్నట్లు ఆయన ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో పోటీ చేయబోనని స్పష్టం చేశారు. నర్సీపట్నంలో జరిగిన తన జన్మదిన వేడుకల సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. **మిగతా 2లో...**

## ఎస్సీ, ఎస్టీల రక్షణకు పటిష్ఠ వ్యవస్థ



ఎస్సీ, ఎస్టీల రక్షణ, సంక్షేమంపై సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష

అట్రాసిటీ నిరోధక చట్టం అమలుపై నాలుగంచెల కార్యాచరణ ప్రణాళిక

ఈ ఏడాది నమోదైన 810 కేసులన్నీ పరిష్కరించామని వెల్లడి

2023 నుంచి బాధితులకు రూ. 15.43 కోట్ల పరిహారం అందజేత

రాష్ట్ర, జిల్లా, డివిజన్ స్థాయిలో విజిలెన్స్ కమిటీల ఏర్పాటు

**అమరావతి సెప్టెంబర్:05 జ(ప్రజావినికిడి):** రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ) రక్షణ, సంక్షేమం, అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం అమలును పటిష్ఠంగా పర్యవేక్షించేందుకు రూపొందించిన నాలుగంచెల కార్యాచరణ ప్రణాళికపై అధికారులు ఈ సమావేశంలో ముఖ్యమంత్రికి వివరించారు. అమరావతిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో శనివారం ఈ సమావేశం జరిగింది.ఎస్సీ, ఎస్టీ వర్గాల రక్షణ, సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ఈ కార్యాచరణను రూపొందించినట్లు **మిగతా 2లో...**

## పవన్ కల్యాణ్ ఎఫెక్ట్..

### ఆంధ్రా పేపర్ మిల్లుకు భారీ జరిమానా



**రాజమండ్రి సెప్టెంబర్:05 (ప్రజావినికిడి):** రాజమండ్రిలోని ఆంధ్రా పేపర్ లిమిటెడ్ పై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొరడా ఝుళిపించింది. కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) నిబంధనలను పదేపదే ఉల్లంఘిస్తూ, పవిత్ర గోదావరి నదిని కలుషితం **మిగతా 2లో...**

## విద్యాశాఖలో అనేక మార్పులు తీసుకొస్తున్నాం



. టీచర్ల సమస్యలపై సీఎం రేవంత్ హామీ

పెండింగ్ టీచర్ల పదోన్నతులు పూర్తి చేశామన్న రేవంత్

బదిలీలపై జాగ్రత్తగా వ్యవహరిస్తున్నామన్న సీఎం

రెండేళ్లలో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తానని హామీ

సాంకేతిక విద్యకు ప్రభుత్వ సహకారం ఉంటుందన్న రేవంత్

పాలిటెక్నిక్ విధానంలో మార్పులు లేవని స్పష్టీకరణ

**హైదరాబాద్ సెప్టెంబర్:05 (ప్రజావినికిడి):** విద్యాశాఖలో అనేక మార్పులు తీసుకొస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల**మిగతా 2లో...**

## లాటరీ సీఎం ను కూల్చే రోజులు త్వరలోనే ఉన్నాయి

రేవంత్ ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగ అన్న కేటీఆర్

420 మోసాలకు గాను రేవంత్ 420 సార్లు రాజీనామా చేయాలని డిమాండ్

మంత్రులు కమీషన్ల కోసం కొట్టుకుంటున్నారని ఆరోపణ



## ఇక రాజకీయాల నుంచి తప్పుకుంటా..

**మొదటిపేజీ తరువాయి**

వయసు పైబడటం వల్ల విశ్రాంతి తీసుకోవాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపిన అయ్యన్న, అసెంబ్లీ స్పీకర్‌గా తనకు మిగిలి ఉన్న మూడేళ్ల పదవీకాలంలో నియోజకవర్గంలో పనులు, అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేయడానికి ప్రాధాన్యమిస్తానని ప్రకటించారు. గత 31 ఏళ్లుగా తన పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించే సాంప్రదాయాన్ని కొనసాగిస్తున్నామన్నారు.

మరోవైపు, రేపు (సెప్టెంబరు 6) నర్సీపట్నంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎంపీ చింతకాయల విజయ్ ఆధ్వర్యంలో 'బీసీ ఐక్య వేదిక సదస్సు' నిర్వహించనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు కూటమి ప్రభుత్వం 34 శాతం రిజర్వేషన్లు కల్పించి విద్య, ఉద్యోగాల్లో ప్రాధాన్యం ఇస్తుంటే, వైసీపీ మాత్రం బీసీల హక్కులపై రాజకీయం చేస్తూ కుట్రలు పన్నుతోందని టీడీపీ నేతలు మండిపడ్డారు. వైసీపీ కుట్రలను తిప్పికొట్టేందుకు బీసీ వర్గాలన్నీ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

## ఢిల్లీ పోలీసులపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం

**మొదటిపేజీ తరువాయి**

జంతర్ మంతర్ ఘటనా స్థలంలో చోటుచేసుకున్న దారుణ పరిణామాలపై దాఖలైన పిటిషన్లపై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ధర్మాసనం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు రాజ్యాంగబద్ధమైనదని, ప్రశాంతంగా నిరసన వ్యక్తంచేసే వారిపై పోలీసులు క్రూరంగా వ్యవహరించడం ఎంతో విచారకరం, దిగ్భ్రాంతికరం అని వ్యాఖ్యానించింది.

ఈ క్రమంలోనే పోలీసుల దాడి, పెల్లెట్ గుండ్ల ప్రయోగం, మహిళా నిరసనకారులపై జరిగిన దౌర్జన్యాలపై సమగ్ర విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి నేతృత్వంలో ఐదుగురు సభ్యుల అత్యున్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేస్తూ ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. శాంతియుత వాతావరణంలో విద్యార్థులు తమ సమస్యలపై నిరసన తెలుపుతుంటే పోలీసులు విచక్షణారహితంగా ప్రవర్తించడం ఎంతమాత్రం తగదని, ఈ ఘటనలో బాధ్యులైన అధికారుల తీరుపై నివేదిక సమర్పించాలని కమిటీని ఆదేశించింది. సుప్రీంకోర్టు చేసిన ఈ వ్యాఖ్యలు, కమిటీ ఏర్పాటుతో ఢిల్లీ పోలీసు వ్యవస్థపై తీవ్ర ఒత్తిడి నెలకొంది.

## కోల్ గ్యాసిఫికేషన్ స్కీమ్ వార్తల్లో నిజం లేదు

**మొదటిపేజీ తరువాయి**

కూడా రాలేదన్న ప్రచారాన్ని కేంద్రం తోసిపుచ్చింది. ఈ ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని, ఇటువంటి అసత్య ప్రచారాలు ప్రాజెక్ట్‌పై ఎలాంటి ప్రభావం చూపలేవని కేంద్ర బొగ్గు గనుల మంత్రిత్వ శాఖ శనివారం ఒక ప్రకటనలో స్పష్టం చేసింది.ఇప్పటికే ఈ పథకం కింద తాల్చేర్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ (టీఎఫ్ఎల్), ఎన్‌టీపీసీ నుంచి దరఖాస్తులు అందినట్లు వెల్లడించింది. ఈ పథకానికి సంబంధించిన తొలి విడత దరఖాస్తుల గడువు సెప్టెంబర్ 7తో ముగియనుందని ఈ సందర్భంగా గుర్తుచేసింది. ఈ పథకం ద్వారా దేశవ్యాప్తంగా దాదాపు 25 ప్రాజెక్టులు ఏర్పాటవుతాయని, తద్వారా సుమారు రూ. 2.5 లక్షల కోట్ల నుంచి రూ. 3 లక్షల కోట్ల వరకు పెట్టుబడులు వస్తాయని కేంద్రం అంచనా వేస్తోంది. దీని ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 50 వేల మందికి పైగా ఉపాధి లభిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.ఇంధన అవసరాల కోసం దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. దేశీయ బొగ్గు నిల్వలను సమర్థవంతంగా వినియోగించుకుంటూ, 2030 నాటికి 100 మిలియన్ టన్నుల బొగ్గును గ్యాసిఫికేషన్ ప్రక్రియ ద్వారా వినియోగంలోకి తీసుకురావాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన కేంద్ర మంత్రివర్గం ఈ ఏడాది మే నెలలో ఈ ప్రతిష్ఠాత్మక పథకానికి ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే.

## ఎస్సీ, ఎస్టీల రక్షణకు పటిష్ఠ వ్యవస్థ..

**మొదటిపేజీ తరువాయి**

అధికారులు తెలిపారు. ఇందులో భాగంగా రాష్ట్రస్థాయిలో ప్రత్యేకంగా 'ఎస్సీ, ఎస్టీ ప్రొటెక్షన్ సెల్' ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. దీనితో పాటు రాష్ట్ర, జిల్లా, డివిజన్ స్థాయిల్లో విజిలెన్స్ కమిటీలను ఏర్పాటు చేసి, చట్టం అమలు తీరును నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు వివరించారు.

2026 సంవత్సరంలో ఇప్పటివరకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం కింద 810 కేసులు నమోదు కాగా, వాటన్నింటినీ పరిష్కరించినట్లు అధికారులు సమావేశంలో వెల్లడించారు. ఈ కేసుల విచారణ కోసం రాష్ట్రవ్యాప్తంగా 14 ప్రత్యేక సెషన్స్ కోర్టులు, ఒక ప్రత్యేక కోర్టు పనిచేస్తున్నాయని తెలిపారు. 2023 నుంచి 2026 ఆగస్టు వరకు 1,478 కేసుల్లో బాధితులకు రూ. 15.43 కోట్ల పరిహారాన్ని అందించినట్లు వివరించారు.

ఈ ఉన్నతస్థాయి సమావేశంలో మంత్రులు డీబీవీ స్వామి, వి. అనిత, జి. సంధ్యారాణి, ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాల ఎంపీలు కృష్ణప్రసాద్, దగ్గుమళ్ల ప్రసాద్, పలువురు ఎమ్మెల్యేలు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. హోంశాఖ కార్యదర్శి కుమార్ విశ్వజీత్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, సీఐడీ చీఫ్ రవిశంకర్ అయ్యనార్, న్యాయశాఖ అధికారులు హాజరయ్యారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల కోసం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల పర్యవేక్షణను మరింత బలోపేతం చేయడంపై కూడా సమావేశంలో చర్చించారు.

## మిస్ వరల్డ్ 2026.. విజేతగా డొమినికన్ అమ్మాయి జోహెర్రీ మోలా డొమింగ్వెజ్

**మొదటిపేజీ తరువాయి** చెందిన ఎలిసబెత్ రెయిన్స్ మొదటి రన్నరప్‌గా, మలేసియాకు చెందిన తానూసియా చెట్టి రెండో రన్నరప్‌గా నిలిచారు. గత ఏడాది విజేత, థాయ్‌లాండ్‌కు చెందిన ఓపల్ సుచాతా చువాంగ్‌శ్రీ.. కొత్త ప్రపంచ సుందరికి కిరీటాన్ని అలంకరించింది.కొత్త ప్రపంచ సుందరి జోహెర్రీ వృత్తిరీత్యా ఉపాధ్యాయురాలు, సామాజిక కార్యకర్త. 'వాయిసెస్ ఆఫ్ టుమారో' అనే సంస్థ ద్వారా వెనుకబడిన వర్గాల పిల్లలకు ఇంగ్లీష్ విద్యను అందిస్తున్నారు. ఆమె కమ్యూనిటీ సేవ, విద్యారంగంలో చేస్తున్న కృషికి గుర్తింపుగా ఈ కిరీటం దక్కిందని పలువురు ప్రశంసిస్తున్నారు. వచ్చే ఏడాది ఈ పోటీలకు టాంజానియా ఆతిథ్యం ఇవ్వనుంది. ఇదిలా ఉండగా, ఈ ఏడాది చివర్లో ప్యూర్టోరికోలో జరిగే మిస్ యూనివర్స్ పోటీల్లో భారత్ తరఫున కాజియా లిజ్ మేజో పాల్గొననున్నారు.ఈ పోటీల్లో భారత్ తరఫున ప్రాతినిధ్యం వహించిన ఫెమినా మిస్ ఇండియా వరల్డ్ 2024 నికితా పోర్వాల్ టాప్ 40 వరకు చేరుకుంది. అయితే, ఆ తర్వాతి రౌండ్‌లో టాప్ 20లో ఆమెకు చోటు దక్కకపోవడంతో భారత అభిమానులకు నిరాశ ఎదురైంది. అయినప్పటికీ, వరుసగా ఐదోసారి మిస్ వరల్డ్ పోటీల్లో భారత్ స్థానం దక్కించుకునే పరంపరను నికితా కొనసాగించిందని, దేశానికి గర్వకారణంగా నిలిచారని మిస్ ఇండియా ఆర్గనైజేషన్ ఓ ప్రకటనలో అభినందించింది.

మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినికి చెందిన నికితా పోర్వాల్.. గతంలో టీవీ యాంకర్‌గా పనిచేశారు. నటిగా కూడా రాణిస్తున్న ఆమె, 'చంబల్ పార్' అనే బ్రిజ్ భాషా చిత్రంలో నటించారు. ఫైనల్‌లో ఆమె ధరించిన ప్రత్యేకమైన గౌను అందరినీ ఆకట్టుకుంది.

## భవాని బోంపెల్లికి నేషనల్ టీచర్ అవార్డు

**మొదటిపేజీ తరువాయి**

ముర్ము ఈ అవార్డును అందజేశారు. మాజీ రాష్ట్రపతి సర్వే పల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగాడ శనివారం ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో అవార్డుల ప్రదానోత్సవం జరిగింది. ఇందులో భాగంగా 27 రాష్ట్రాలు, ఏడు కేంద్ర పాలిత ప్రాంతాలు, కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఆరు సంస్థల నుంచి మొత్తం 48 మంది టీచర్లు ఈ అవార్డులను అందుకున్నారు. కామారెడ్డి జిల్లా గాంధారిలోని ఎంపీపీఎస్ బాలికల పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా భవాని బొంపెల్లి సేవలందిస్తున్నారు. ప్రధానంగా చిన్నారులకు క్లిష్టమైన అంశాలను కూడా రైమ్స్, యాక్టివిటీస్, జోయ్ ఫుల్ లర్నింగ్ పద్ధతుల్లో(ప్లే అండ్ డిజిటల్) సులభంగా అర్థమయ్యేలా బోధించడం భవాని ప్రత్యేకత. ముఖ్యంగా ఆడ పిల్లల వ్యక్తిగత భద్రతకు సంబంధించిన 'గుడ్ టచ్, బ్యాడ్ టచ్' అంశాన్ని చిన్నారులకు భయం కలిగించకుండా పాటలు, రైమ్స్‌తో అవగాహన కల్పించే ప్రయత్నం ప్రత్యేక గుర్తింపు పొందారు.గణితాన్ని, అచ్చులు-హల్లులు, ఇతర అంశాలను భవాని ఇన్నోవేషన్ పద్ధతిలో భోదిస్తున్నారు. ఎడ్యుకేషన్ వీడియోస్‌తో పాఠాలు చెప్పే ఆమె, 'యూట్యూబ్ పంతులమ్మ' గానూ గుర్తింపు పొందారు. మండల, జిల్లా స్థాయిల్లో గుర్తింపు పొందడంతో పాటు 2025లో తెలంగాణ రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని భవాని అందుకున్నారు. హైదరాబాద్ ప్రొఫెసర్ కీర్తి చంద్ర సాహు కు జాతీయ పురస్కారం తెలంగాణకు చెందిన ఐఐటీ హైదరాబాద్ ప్రొఫెసర్ కీర్తి చంద్ర సాహు కెమికల్ ఇంజనీరింగ్ విభాగంలో రాష్ట్రపతి ముర్ము చేతుల మీదుగా జాతీయ అవార్డు అందుకున్నారు. అలాగే మంగళగిరి ప్రొఫెసర్ డాక్టర్ అరుణ్ బాబుకు పీడియాట్రిక్స్ విభాగంలో ఈ నేషనల్ అవార్డు వరించింది. కాగా.. నేషనల్ టీచర్స్ డే పురస్కరించుకుని దేశవ్యాప్తంగా ఉన్నత విద్యాసంస్థలు (హెచ్ఈఐ), పాలిటెక్నిక్ కళాశాలలకు చెందిన 21 మంది అధ్యాపకులను కేంద్ర విద్యాశాఖ 'జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు-2026 కు ఎంపిక చేసింది. ఇందులో కేంద్ర ఉన్నత విద్యాసంస్థల నుంచి 12 మంది, రాష్ట్ర విశ్వవిద్యాలయాల నుంచి ఐదుగురు (మూడు ప్రభుత్వ, రెండు ప్రయివేట్ కళాశాలలు), పాలిటెక్నిక్ కళాశాలల నుంచి నలుగురికి (రెండు ప్రభుత్వ, రెండు ప్రయివేట్ కళాశాలలు) అవార్డులు ప్రకటించింది. కాగాడ తొలుత పాఠశాల ఉపాధ్యాయులకు మాత్రమే ప్రకటించిన ఈ వార్డులనుడ 2023 తరువాత ఉన్నత విద్యాసంస్థలు, పాలిటెక్నిక్ కళాశాలల అధ్యాపకులను ప్రోత్సహించే ఉద్దేశంతో వీటిని విస్తరించారు.

# లాటరీ సీఎం ను కూల్చే రోజులు త్వరలోనే ఉన్నాయి

**రేవంత్ ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగ అన్న కేటీఆర్**

**420 మోసాలకు గాను రేవంత్ 420 సార్లు రాజీనామా చేయాలని డిమాండ్**

**మంత్రులు కమీషన్ల కోసం కొట్టుకుంటున్నారని ఆరోపణ**

**హైదరాబాద్ సెప్టెంబర్:05 (ప్రజావినికిడి):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తెలంగాణ యువతకు స్కిల్ లేదనడానికి రేవంత్ రెడ్డికి ఏ అర్హత ఉందని, ఆయన స్వయంగా ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగ అని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో చేసిన మోసాలపై బీఆర్ఎస్ నిర్వహించిన 'యువభేరి' సభలో పాల్గొన్న కేటీఆర్, కేవలం లక్కీ లాటరీ తగలడం వల్లే రేవంత్ సీఎం అయ్యారని ఎద్దేవా చేశారు. ప్రధాని మోదీనే గడగడలాడించిన తెలంగాణ యువశక్తికి రేవంత్ రెడ్డి ఓ లెక్కే కాదన్నారు. ఎన్నికల ముందు యూత్ డిక్లరేషన్ పేరిట పెద్ద పెద్ద మాటలు చెప్పిన కాంగ్రెస్ నేతలు, అధికారంలోకి వచ్చాక ఉద్యోగాలు ఇవ్వడం మానేసి లూటీఫికేషన్‌లు నడుపుతున్నారని మండిపడ్డారు.ఎమ్మెల్యే పదవికి కేసీఆర్ రాజీనామా చేయాలంటున్న కాంగ్రెస్ నేతలకు కేటీఆర్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చిన కేసీఆర్ రాజీనామా చేయాలా, లేక ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను వంచించిన రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలా అని ప్రశ్నించారు. ప్రజలకు చేసిన 420 రకాల మోసాలకు గానూ రేవంత్ రెడ్డి 420 సార్లు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కేవలం ఒక్క మంత్రిని బర్తరఫ్ చేయడం కాదని, త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వాన్నే బర్తరఫ్ చేసే రోజులు రాబోతున్నాయని హెచ్చరించారు. మంత్రులు కమీషన్ల కోసం కొట్టుకుంటున్నారని, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తమ ప్రభుత్వం 2.32 లక్షల ఉద్యోగాలు ఇస్తే, ఈ వెయ్యి రోజుల్లో కాంగ్రెస్ ఇచ్చినవి కేవలం 16 వేల ఉద్యోగాలేనని చెప్పారు. ఉద్యోగాల కల్పనపై బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు.

# బీఆర్ఎస్ కోటలపై దండయాత్రే

**మొదటిపేజీ తరువాయి**



చర్చకు సిద్ధం" అని తేల్చిచెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా నల్లగొండ జిల్లా నకిరేకల్ పట్టణంలో రూ.32 కోట్లతో నిర్మించిన వంద పడకల ఏరియా ఆస్పత్రిని శనివారం సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. అక్కడే పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ప్రతిపక్ష పార్టీలైన బీఆర్ఎస్, బీజేపీలపై ఘాటైన విమర్శలతో రాజకీయాలను వేడి పుట్టించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, కేటీఆర్‌లపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రాన్ని తొమ్మిదిన్నరేండ్లు పాలించిన బీఆర్ఎస్ అన్ని రకాలుగా రాష్ట్రాన్ని ముంచి గద్దెదిగిపోయిందని విమర్శించారు. 'బీఆర్ఎస్ కోటలపై కాంగ్రెస్ దండయాత్ర చేస్తుంది. సిరిసిల్ల, సిద్దిపేటలో కాంగ్రెస్ జెండా పాతుతాం' అని సీఎం రేవంత్ రెడ్డి తేల్చిచెప్పారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ నెలాఖరులో సిరిసిల్లకు వెళ్లి మూడు రంగుల జెండా ఎగురవేస్తానని, ఆ తర్వాత సిద్దిపేటపై దండయాత్ర చేస్తానని ప్రకటించారు.

బీఆర్ఎస్ నుంచి వచ్చే విమర్శలకు ఇకపై వెనక్కి తగ్గేది లేదని ష్టంచేశారు. బీఆర్ఎస్ నేతలు రాష్ట్రాన్ని బందిపోట్లులా దోచుకున్నారని అన్నారు. ఆ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రైతులు మోసపోయారని గుర్తుచేశారు. చివరి విడత రైతు భరోసా నిధులు వేయకుండానే గద్దె దిగిపోయారని చెప్పారు. సంపాదన పోయిందని బావ, బామ్మర్ది ఏడుస్తున్నారని ఎద్దేవా చేశారు. 'నాకు చదువు లేదని బీఆర్ఎస్ నేతలు అంటున్నారు, నాకు చదువు లేకపోయినా సంస్కారం ఉంది, అందుకే మీరు రోడ్లపై తిరుగుతున్నారు. నాకు సంస్కారం ఉంది కాబట్టే కొండా సురేఖ, సీతక్కతో రాఖీ కట్టించుకున్నాను' అని తెలిపారు. ఎక్కడ ఆస్తి రాసి ఇవ్వాల్సి వస్తుందోనని చెల్లెని బయటకు గెంటేశారని వ్యాఖ్యానించారు. నాలుగు ఇంగ్లీషు ముక్కలు వస్తే సరిపోదని, ఆడబిడ్డను చూసుకోవాలన్నారు. బీఆర్ఎస్‌కు భవిష్యత్తు లేదని, ఆ పార్టీది అంతా చీకటిమయం అని అన్నారు. రేవంత్ ఉన్నంతకాలం బీఆర్ఎస్ అనే మొక్కనే ఎదగనివ్వనని అన్నారు. తెలంగాణ తులసివనంలో గంజాయి మొక్కను పీకుతామన్నారు. 2029 ఎన్నికల్లో కాంగ్రెస్ 90 స్థానాలు గెలిచి తిరిగి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని, నియోజకవర్గాల పునర్విభజన జరిగితే 117 స్థానాల్లోనూ విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

**రైతు.. మహిళ.. యువతపై ఫోకస్**

రైతు రుణమాఫీ, రైతుభరోసా, ధాన్యం కొనుగోళ్లు, సన్నవడ్ల బోనస్, ఉచిత విద్యుత్ ద్వారా రైతులకు రూ.1.70 లక్షల కోట్ల మేర ప్రయోజనం కల్పించామని సీఎం తెలిపారు. తొలి ఏడాదిలో 25.35 లక్షల మంది రైతులకు రూ.18,617 కోట్ల రుణమాఫీ చేశామని, రైతుభరోసా కింద రూ.36 వేల కోట్లు, ధాన్యం కొనుగోళ్లకు రూ.90 వేల కోట్లు ఖర్చు చేశామని వివరించారు.మహాలక్ష్మి, ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలను ప్రస్తావించిన సీఎం.. మహిళా సంఘాలకు రూ.60 వేల కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు అందించామని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 72 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని చెప్పారు. గత బీఆర్ఎస్ పాలనలో ప్రశ్నపత్రాల లీకేజీలు, నియామకాల జాప్యంతో నిరుద్యోగ యువత నష్టపోయిందని విమర్శించారు.

**'పేదలకే పదవులు'**

తమ ప్రభుత్వం సామాజిక న్యాయానికి ప్రాధాన్యం ఇస్తోందని రేవంత్‌రెడ్డి అన్నారు. బలహీన వర్గాలకు చెందిన మహేష్‌కుమార్ గౌడ్‌ను పీసీసీ అధ్యక్షుడిగా, పలువురిని ఎమ్మెల్సీలుగా నియమించామని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కుటుంబ సభ్యులు, బంధువులకే పదవులు దక్కాయని విమర్శించారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు.

**రూ.344.92 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం**

ప్రగతి పాలన సభకు ముందు నకిరేకల్ పట్టణంలో సీఎం రేవంత్‌రెడ్డి పలు అభివృద్ధి పనులను ప్రారంభించి, మరికొన్ని పనులకు శంకుస్థాపనలు చేశారు. మొత్తంగా రూ.344.92 కోట్ల విలువైన పనులకు శ్రీకారం చుట్టారు. ఇందులో ప్రధానంగా రూ.32 కోట్లతో నిర్మించిన 100 పడకల ఏరియా ఆసుపత్రిని ప్రారంభించారు. రూ.200 కోట్లతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల, రూ.20 కోట్ల సమీకృత మండల కార్యాలయాల సముదాయం, రూ.9.85 కోట్ల తెలంగాణ పబ్లిక్ స్కూల్, రహదారులు, విద్యుత్ సబ్‌స్టేషన్లు, మున్సిపల్ కార్యాలయ భవనాల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు.

### సీఎం రేవంత్ ను దూషించలేదు.. అప్పుడు అన్నది ఒకట్రెండు విషయాల్లోనే: కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై అవకాశం దొరికినప్పుడల్లా విమర్శనాస్త్రాలు సంధించే మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఒక్కసారిగా యు-టర్న్ తీసుకున్నారు. తాను రేవంత్ రెడ్డిని ఎప్పుడూ దూషించలేదని, కేవలం ఒకట్రెండు అంశాల్లో మాత్రమే అభిప్రాయ భేదాలు వచ్చాయని క్లారిటీ ఇచ్చారు.

రేవంత్‌తో తనకు ఎలాంటి వ్యక్తిగత వైరం లేదని స్పష్టం చేసిన ఆయన, సీఎం సొంత నియోజకవర్గం కొడంగల్, డిప్యూటీ సీఎం నియోజకవర్గం మధిర స్థాయిలోనే తన మునుగోడు నియోజకవర్గానికి కూడా రూ. 2 వేల కోట్ల నిధులు వచ్చాయని ప్రశంసల జల్లు కురిపించారు. త్వరలో జరగబోయే సీఎం బహిరంగ సభకు వేలాది మంది కార్యకర్తలతో తరలివెళతానని చెప్పారు.

# విద్యాశాఖలో అనేక మార్పులు తీసుకొస్తున్నాం

**మొదటిపేజీ తరువాయి**




పదోన్నతులను పూర్తి చేశామని చెప్పారు. టీచర్ల బదిలీల విషయంలోనూ ప్రభుత్వం ఎంతో జాగ్రత్తగా వ్యవహరిస్తోందన్నారు. కొడంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో సీఎం మాట్లాడారు.

తల్లిదండ్రులతో సమానంగా పిల్లల భవిష్యత్తుకు పునాది వేసేది ఉపాధ్యాయులేనని రేవంత్‌రెడ్డి అన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రెండేళ్ల సమయం ఇస్తే సమస్యలను పరిష్కరించి చూపిస్తానన్నారు.

తాను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నానని సీఎం చెప్పారు. సాంకేతిక విద్యకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని పేర్కొన్నారు. పాలిటెక్నిక్ విద్యావిధానంలో ఎలాంటి మార్పులు చేయడం లేదని స్పష్టం చేశారు.విద్యాశాఖ కమిషన్ ద్వారా అనేక సమస్యలను పరిష్కరిస్తున్నామని రేవంత్‌రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పీఆర్సీ సమస్యను పరిష్కరించామని చెప్పారు. ఇటీవల ఇందిరాపార్క్ వద్ద ఉపాధ్యాయులు ధర్నా చేయడం తనకు చాలా బాధ కలిగించిందన్నారు.

కార్యక్రమానికి ముందు కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను సీఎం పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో కలిసి గ్రూప్ ఫొటో దిగారు.

# పవన్ కల్యాణ్ ఎఫెక్ట్.. ఆంధ్రా పేపర్ మిల్లుకు భారీ జరిమానా

**మొదటిపేజీ తరువాయి**

చేస్తున్నందుకు గాను ఏకంగా రూ. 21.01 కోట్ల భారీ పర్యావరణ జరిమానా విధించింది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ ఇటీవలే మిల్లు యాజమాన్యంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన కొన్ని రోజులకే ఈ కఠిన చర్యలు తీసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది.ఇటీవల జరిగిన సమీక్షా సమావేశంలో పవన్ కల్యాణ్ ఆంధ్రా పేపర్ మిల్లు వ్యవహారశైలిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజమండ్రి నగరంలో వెలువడుతున్న మొత్తం కాలుష్యంలో దాదాపు సగం ఆంధ్రా పేపర్ మిల్లు నుంచే వస్తోందని ఆయన ఆరోపించారు. నగరం నుంచి రోజుకు 70 మిలియన్ లీటర్ల వ్యర్థ జలాలు ఉత్పత్తి అవుతుండగా, ఒక్క మిల్లు నుంచే 35 మిలియన్ లీటర్ల వ్యర్థాలు గోదావరి పరిసరాల్లోకి విడుదలవుతున్నాయని తెలిపారు. మిల్లు నుంచి విడుదలవుతున్న నీటి నమూనాలను పరీక్షించగా, బీఓడీ, ఫాస్ఫేట్లు, సల్ఫైడ్లు వంటి హానికారక రసాయనాలు నిర్దేశిత ప్రమాణాల కన్నా అత్యధికంగా ఉన్నట్లు తేలిందని వివరించారు. ఈ కాలుష్యం వల్ల గోదావరి నదిలో ఆక్సిజన్ స్థాయిలు తగ్గి జలచరాలకు ముప్పు వాటిల్లుతోందని, దుర్వాసనతో ప్రజారోగ్యం దెబ్బతింటోందని ఆందోళన వ్యక్తం చేశారు.కాలుష్యంతో పాటు పన్ను ఎగవేత అంశాన్ని కూడా పవన్ కల్యాణ్ ప్రస్తావించారు. 2016 నుంచి సుమారు రూ. 21.34 కోట్ల బకాయిలు చెల్లించలేదని ఆయన తెలిపారు. పన్ను చెల్లింపుల నుంచి తప్పించుకునేందుకు మిల్లు యాజమాన్యం పదేపదే న్యాయస్థానాలను ఆశ్రయిస్తోందని విమర్శించారు.గడిచిన మూడు నెలలుగా పీసీబీ అధికారులు పలుమార్లు సమావేశాలు నిర్వహించినా యాజమాన్యం నుంచి స్పందన కరవైందని తెలిపారు. తక్షణమే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. 'స్వచ్ఛ గోదావరి - పవిత్ర పుష్కరాలు' లక్ష్య సాధనలో భాగంగా ఈ చర్యలు తీసుకుంటున్నామని, పద్ధతి మార్చుకోకపోతే మిల్లు కార్యకలాపాలను నిలిపివేయడం, ఆస్తులు జప్తు చేయడం, లైసెన్సు రద్దు వంటి కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం తొలి విడతగా భారీ జరిమానా విధించింది. ఇకపైనా యాజమాన్యం తీరు మారకపోతే మరింత కఠినమైన చర్యలు ఎదుర్కోక తప్పదని అధికార వర్గాలు స్పష్టం చేస్తున్నాయి.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
ఆదివారం 6 సెప్టెంబర్ 2026

## షాద్ నగర్ చటాన్‌పల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులపై
# ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అధికారులతో సమీక్ష సమావేశం

**అధికారులకు పలు కీలక సూచనలు పనులు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే ఆదేశం**




**షాద్‌నగర్,(ప్రజావినికిడి):**
పట్టణంలోని చటాన్‌పల్లి వద్ద నిర్మిస్తున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్‌ఓబీ) నిర్మాణ పనులపై షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ శనివారం సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. షాద్‌నగర్‌లోని స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డిఓ) కార్యాలయంలో నిర్వహించిన ఈ సమావేశంలో ఆర్‌ఓబీ నిర్మాణానికి సంబంధించిన ప్రస్తుత పరిస్థితులు, పనుల పురోగతి, ఎదురవుతున్న సమస్యలు తదితర అంశాలపై అధికారులతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వివరంగా చర్చించారు.

రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే చటాన్‌పల్లి పరిసర ప్రాంత ప్రజలకు, వాహనదారులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ ప్రాంతంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించడంతో పాటు ప్రజల రాకపోకలకు మరింత సౌకర్యవంతమైన మార్గం ఏర్పడుతుందని తెలిపారు. అందువల్ల నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.సమీక్ష సందర్భంగా వివిధ శాఖల పరిధిలో చేపట్టాల్సిన పనులు, అవసరమైన అనుమతులు, రహదారి సంబంధిత అంశాలు, విద్యుత్ లైన్ల మార్పిడి,మిషన్ భగీరథ పైపులైన్లకు సంబంధించిన సమస్యలు, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై అధికారులతో ఎమ్మెల్యే చర్చించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని,నిర్మాణ పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఆర్‌ఓబీ నిర్మాణానికి సంబంధించి వివిధ శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సూచించారు.

ఈ సమీక్ష సమావేశంలో స్థానిక ఆర్డిఓ ఎన్.ఆర్.సరిత,డీఈ (ఆర్ అండ్ బి),స్థానిక మున్సిపల్ కమిషనర్ సునీత,ఎమ్మార్వో నాగయ్య,ట్రాఫిక్ సీఐ శంకరయ్య, మిషన్ భగీరథ అధికారులు,
విద్యుత్ శాఖ అధికారులు తదితర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆర్‌ఓబీ నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులు ఈ సందర్భంగా నిర్ణయించారు.

# గాంధీభవన్ లో కులగణన పై సమీక్ష సమావేశం

**కుల గణనతోనే సామాజిక న్యాయం -ఏఐసీసీ సభ్యులు కొప్పుల రాజు**

**పాల్గొన్న పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,మంత్రి పొన్నం ప్రభాకర్, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**






**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
భారతదేశంలో నేటికీ ప్రతి కులానికి సంబంధించిన జనాభా, సామాజిక వెనుకబాటుతనం,ప్రభుత్వ రంగాల్లో ప్రాతినిధ్యంపై ఖచ్చితమైన సమాచారం అందుబాటులో లేదని ఏఐసీసీ సభ్యులు,జార్ఖండ్ రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జ్ కొప్పుల రాజు అన్నారు.కుల గణన నిర్వహించాలన్న డిమాండ్‌కు ఇదే ప్రధాన కారణమని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం గాంధీ భవన్‌లో కుల గణన అంశంపై నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్,షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కొప్పుల రాజు మాట్లాడుతూ,
ఓబిసిల విషయంలో మండల్ కమిషన్ కూడా చాలా వరకు 1931 నాటి జనాభా గణాంకాలపైనే ఆధారపడాల్సి వచ్చిందని గుర్తుచేశారు. కులాల వారీగా ప్రస్తుత జనాభా,సామాజిక-ఆర్థిక పరిస్థితులు,విద్య,ఉద్యోగాలు,రాజకీయ ప్రాతినిధ్యానికి సంబంధించిన తాజా సమాచారం లేకుండా న్యాయమైన వాటా,సమానత్వం సాధ్యం కాదని అన్నారు.

**కులాల వారీ వివరాలు సేకరించాలి**

రాబోయే జనాభా గణనలో ఎస్సీ ,ఎస్టీ,ఓబీసీ,జనరల్ కేటగిరీల కోసం రాష్ట్రాలవారీ జాబితాలతో పాటు,కేటగిరీ మరియు కులం కోసం ప్రత్యేక డ్రాప్‌డౌన్ ఆప్షన్లు చేర్చాలని కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తోందని కొప్పుల రాజు తెలిపారు.ఎస్సీ,ఎస్టీ,ఓబీసీ,ఈడబ్ల్యూఎస్ కేటగిరీల వర్గీకరణ, రిజర్వేషన్ల అమలు కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వద్ద ఇప్పటికే కేటగిరీలకు సంబంధించిన జాబితాలు అందుబాటులో ఉన్నాయని ఆయన అన్నారు.కాబట్టి కులాల వారీగా వివరాలను నమోదు చేయడం పెద్ద సమస్య కాదని పేర్కొన్నారు.

ఇంకా సమయం ఉందని, హౌస్‌లిస్టింగ్ దశలో ఇప్పటివరకు కుల సంబంధిత వివరాలను సేకరించలేదని ఆయన తెలిపారు. జనాభా లెక్కల(పాపులేషన్,ఎనుమరేషన్) ప్రక్రియ 2027 ఫిబ్రవరి నుంచి దేశవ్యాప్తంగా ప్రారంభం కానున్నందున, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కులాల వారీ వివరాలను జనాభా గణనలో చేర్చాలని డిమాండ్ చేశారు.

**ఓబిసిల విషయంలో బీజేపీ ద్వంద్వ వైఖరి**

ఓబిసి సాధికారత పేరుతో ప్రకటనలు చేయడం,ఆచరణలో మాత్రం వారి హక్కులను బలహీనపరచడం బీజేపీకి ఒక స్థిరమైన విధానంగా మారిందని కొప్పుల రాజు విమర్శించారు. కుల గణన ద్వారా అందుబాటులోకి వచ్చే వాస్తవ గణాంకాల ఆధారంగా విధానాలను రూపొందించి, అణగారిన వెనుకబడిన వర్గాలకు వారి జనాభా,అవసరాలకు అనుగుణంగా న్యాయమైన వాటా,సమాన అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని కొప్పుల రాజు అన్నారు.

# విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించడంలో ఉపాధ్యాయుల కృషి ఎనలేనిది.. : కొండవీటి ఆరోగ్యం..




**మెదక్,(ప్రజావినికిడి):**విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించడంలో ఉపాధ్యాయుల కృషి ఎనలేనిదని ప్రధానోపాధ్యాయురాలు కొండవీటి ఆరోగ్యం అన్నారు. శనివారం గురుపూజోత్సవం సందర్భంగా మెదక్ జిల్లా పాపన్నపేట మండలం కొడపాక గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి, ఉత్తమ ఫలితాలు సాధించిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కొండవీటి ఆరోగ్యం మాట్లాడుతూ, పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ,వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్న ఉపాధ్యాయుల సేవలు మరువలేనివని కొనియాడారు. ఇలాంటి ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు తమ పాఠశాలలో పనిచేయడం గర్వంగా ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక సర్పంచ్ మాట్లాడుతూ, ఉత్తమ గురువుల శిక్షణలో విద్యార్థులు విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులకు, గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైనదని, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో గురువుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. 202425, 202526 విద్యా సంవత్సరాల్లో పదో తరగతి విద్యార్థినులు ఉత్తమ ఫలితాలు సాధించి పాపన్నపేట మండలంతో పాటు జిల్లా స్థాయిలోనూ ప్రతిభను చాటారని తెలిపారు.అలాగే పీరియాడిక్ టేబుల్ సాధనలో గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించడం పాఠశాలకు, గ్రామానికి గర్వకారణమని పేర్కొన్నారు. గురుపూజోత్సవం సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవిత చరిత్రను స్మరించుకుంటూ, విద్యార్థులు ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఎంత ఎత్తుకు ఎదిగినా ఒదిగి ఉండే స్వభావాన్ని అలవరచుకోవాలని,గురువుల మార్గదర్శకత్వంలో మంచి వ్యక్తిత్వాన్ని నిర్మించుకోవాలని కోరారు. స్వయంగా తన కాళ్లపై తాను నిలబడే స్థాయికి ఎదిగి, సమాజానికి, దేశానికి ఉపయోగపడే గొప్ప పౌరులుగా తీర్చిదిద్దుకోవాలనిఆకాంక్షించారు. అనంతరం ప్రధానోపాధ్యాయురాలు కొండవీటి ఆరోగ్యం జడ్పీహెచ్ఎస్ మరియు ఎంపీపీఎస్ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఓనస్ రోబోటిక్ హాస్పిటల్స్ వ్యవస్థాపకులు, రోబోటిక్ ఆర్థోపెడిక్ సర్జన్ డా.బాలరాజు నాయుడు కి ప్రతిష్ఠాత్మకమైన రోబోటిక్ పయనీర్ అవార్డు



**హైదరాబాద్,(ప్రజావినికిడి): సెప్టెంబర్ 5:**
రోబోటిక్ ఆర్థోపెడిక్ మరియు జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జరీ రంగంలో అందిస్తున్న విశిష్ట సేవలకు గుర్తింపుగాఓనస్ రోబోటిక్ హాస్పిటల్స్ వ్యవస్థాపకులు, రోబోటిక్ ఆర్థోపెడిక్ సర్జన్ డా.బాలరాజు నాయుడు కి ప్రతిష్ఠాత్మకమైన రోబోటిక్ పయనీర్ అవార్డు లభించింది.ఈ అవార్డును తెలంగాణ రాష్ట్ర సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్స్,కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా డా. బాలరాజు నాయుడు అందుకున్నారు. రోబోటిక్ సాంకేతికతను ఆర్థోపెడిక్ వైద్య సేవల్లో విస్తృతంగా ఉపయోగిస్తూ, ముఖ్యంగా రోబోటిక్ మోకాలి హిప్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జరీలలో ఆధునిక చికిత్సా విధానాలను రోగులకు అందుబాటులోకి తీసుకురావడంలో చేసిన కృషికి ఈ గౌరవం దక్కింది.ఈ సందర్భంగా డా. బాలరాజు నాయుడు మాట్లాడుతూ,
రోబోటిక్ పయనీర్ అవార్డు అందుకోవడం ఎంతో గౌరవంగా భావిస్తున్నాను. ఈ గుర్తింపు మరింత బాధ్యతను పెంచింది. అత్యాధునిక రోబోటిక్ టెక్నాలజీ ద్వారా ఖచ్చితమైన, నాణ్యమైన అందుబాటులో ఉండే ఆర్థోపెడిక్ వైద్య సేవలను మరింత మంది రోగులకు చేరవేయడమే మా లక్ష్యం అని తెలిపారు.ఈ పురస్కారం ఓనస్ రోబోటిక్ హాస్పిటల్స్ వైద్య బృందం, సిబ్బంది,తమపై విశ్వాసం ఉంచిన రోగులందరికీ అంకితం చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## కేశంపేట మండలం సంతాపూర్ గ్రామంలో ఘనంగా
# పానకాల లక్ష్మీ నరసింహస్వామి జాతర




**కేశంపేట, (ప్రజావినికిడి):**మండలం లోని సంతాపూర్ గ్రామకొండపై,ప్రకృతి రమణీయమైన అటవీ ప్రాంతం మధ్య కొలువై ఉన్న శ్రీ పానకాల లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో నేడు జాతర,ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**కొండపై వెలసిన పానకాల లక్ష్మీ నరసింహ స్వామి.**

అటవీ అందాల మధ్య కొండపై వెలసిన పానకాల లక్ష్మీ నరసింహస్వామి ఆలయం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.ఈ సందర్భంగా కేశంపేట మాజీ జడ్పీటీసీ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బార్కం యాదయ్య పాల్గొని స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. గ్రామ ప్రజలు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతరను విజయవంతం చేశారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందిస్తాం: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**కొత్తూరు మున్సిపాలిటీ కార్యాలయం లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే**



**కొత్తూర్,(ప్రజావినికిడి):**అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు.శనివారం కొత్తూరు మున్సిపాలిటీ కార్యాలయంలో కొత్తూరు మండల లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని లబ్ధిదారులకు కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ,గతంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి పాలనలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందించడంతో పాటు, అవసరమైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశారని గుర్తు చేశారు.అదే స్ఫూర్తితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజా ప్రభుత్వం నేడు అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు అందించేకార్యక్రమాన్నిచేపట్టిందన్నారు.గత ప్రభుత్వ హయాంలో రేషన్ ద్వారా అందించే బియ్యం నాణ్యత సరిగా లేకపోవడంతో పేద ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఎమ్మెల్యే విమర్శించారు.గల్లీ గల్లీలో దళారులు ఆటోల్లో వచ్చి పేదల వద్ద నుంచి బియ్యాన్ని కొనుగోలు చేసేవారని, అనంతరం రైస్ మిల్లర్లు ఆ బియ్యాన్ని కొనుగోలు చేసి పాలిష్ చేసి తిరిగి మార్కెట్‌లో పేదలకే విక్రయించేవారని ఆరోపించారు.ప్రజలకు నాణ్యమైన బియ్యం అందించడంతో పాటు సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే తెలిపారు.ఇంకా రేషన్ కార్డు పొందని అర్హులైన కుటుంబాలు ఉంటే వారికి కూడా రేషన్ కార్డులు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ప్రజలకు మరింత పారదర్శకంగా,సులభంగా సేవలు అందుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కొత్తూరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, కొత్తూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శేఖర్ రెడ్డి,మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్,నందిగామ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కుమారస్వామి గౌడ్,నాయకులు నర్సప్ప గూడ క్రిష్ణ,అగీర్ రవికుమార్ గుప్తా,కొత్తూరు తహసీల్దార్ మసూద బేగం,మున్సిపల్ కమిషనర్ సాహితీ రెడ్డి, సర్పంచులు దయానంద్, శ్రీరాములు, గోవిందు,విష్ణు కాంగ్రెస్ పార్టీ నేతలు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# ఆదివాసి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

## గొండ్వానా సంక్షేమ పరిషత్ ఆదివాసీ సర్పంచుల డిమాండ్



**వాజేడు,సెప్టెంబర్ 6,(ప్రజావినికిడి):** ఇటీవలే అడవిలో ప్రెజర్ బాంబు పేలి మరణించిన నూగూరు కాలనీకి చెందిన మడకం నాగేశ్వరరావు కుటుంబాన్ని ఆదుకోవాలని,గొండ్వానా సంక్షేమ పరిషత్ ఆదివాసి సర్పంచులు డిమాండ్ చేశారు.జిఎస్పీ, ఆదివాసీ సర్పంచుల ఆధ్వర్యంలో వెంకటాపురం మండల తాసిల్దార్ ని కలిసి అడవిలో జీవన ఉపాధి కోసం కంక బొంగుల కోసం వెళ్లిన మడకం నాగేశ్వరరావు ప్రెజర్ బాంబు పేలిన ఘటనలో మరణించారని, ఆ కుటుంబానికి ప్రభుత్వం నుండి ఆర్థిక సాయం అందేలా చూడాలని తాసిల్దార్ వేణుగోపాల్ కి మెమోరాండం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా గొండ్వానా సంక్షేమ పరిషత్ ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రల కన్వీనర్ సొంది వీరయ్య మాట్లాడుతూ,ములుగు జిల్లా వెంకటాపురం మండలం నూగురు కాలనీ గ్రామానికి చెందిన మడకం నాగేశ్వరరావు కర్రగుట్టల సమీపంలో బుధవారం జరిగిన విషాదకర ట్రెజర్ బాంబు పేలి ఘటనలో మృతి చెందగా ఆయన కుటుంబాన్ని నిరాశ్రయులయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.ఆలాగే ఆదివాసుల జీవన విధి విధానం అడవితో ముడిపడి ఉంటుందని,అలాంటప్పుడు పోలీసు యంత్రాంగం ఆపరేషన్ కగార్ పూర్తయిందని చెప్పి,ప్రెజర్ బాంబులు తొలగించకుండా ఆదివాసి బిడ్డలను రక్తపు మడుగుల్లో బలి చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్త పరిచారు. వెంటనే అడవుల్లో మిగిలి ఉన్న ప్రెజర్ బాంబుల తొలగించి ఆదివాసి జీవన విధానానికి తోడ్పడాలని,మృతి చెంది నిరాశ్రయులైన మడకం నాగేశ్వరరావు కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే స్పందించి ఆదుకోవాలని ఈ సందర్భంగా కోరారు కార్యక్రమంలోగొండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనెం సాయి.జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్,వెంకటాపురం మేజర్ సర్పంచ్ తాటి సరస్వతి,బెస్తగూడెం సర్పంచ్ భీమేశ్వరి,పాత్రపురం సర్పంచ్ బొగ్గుల పుష్పవతి,తిప్పపురం సర్పంచ్ చందా శిరీష,మాజీ సర్పంచ్ జజ్జరి నారాయణమ్మ,సూరవీడు సర్పంచ్ ఇర్ప మురళి,పూనేం సూర్యం తదితరులు పాల్గొన్నారు.

### మీరు ఖాన్ పేట ప్రజలందరికీ

# శ్రీ పోచమ్మ తల్లి బోనాల శుభాకాంక్షలు

**కాకి నరసింహ ముదిరాజ్ తెలంగాణ ఉద్యమకారుడు**



**హయత్ నగర్,(ప్రజావినికిడి):** మీర్ఖాన్ పేట గ్రామంలో శ్రీ పోచమ్మ తల్లి బోనాలు ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహిస్తున్నామని గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆ పోచమ్మ తల్లిని ప్రార్థిస్తున్నాం అని తెలంగాణ ఉద్యమకారుడు కాకి నరసింహ ముదిరాజ్ అన్నారు.ఆ పోచమ్మ తల్లి వల్ల వర్షాలు కురువాలని రైతులు ఎదురుచూస్తున్నారని ఆ తల్లి దయతో రైతుల కళ్ళల్లో ఆనందం చూడాలని ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో ఉండాలని ఆ తల్లిని కోరుకుంటున్నానని తెలిపారు

# దేవాలయ ఇనాం భూముల్లో ప్రైవేట్ స్కూల్ దందా.?

**పాపన్నపేటలో అక్రమంగా విద్యా సంస్థ నిర్వహణపై ఆరోపణలు**

**అధికారుల పర్యవేక్షణ ఏదీ.? అనుమతులు ఉన్నాయా అంటూ ప్రజల ప్రశ్న..**

**స్కూల్‌లో అధిక ఫీజుల వసూళ్లపైనా విమర్శలు.. సమగ్ర విచారణకు డిమాండ్..**





**పాపన్నపేట, సెప్టెంబర్ 5,(ప్రజావినికిడి):** పాపన్నపేటలో దేవాలయ ఇనాం భూముల వినియోగంపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దేవాలయానికి సంబంధించిన ఇనాం భూముల్లో ప్రైవేట్ స్కూల్‌ను ఎలా నిర్వహిస్తున్నారని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. దేవాలయ భూములను ప్రైవేట్ విద్యా సంస్థకు వినియోగించేందుకు నిబంధనల ప్రకారం అనుమతులు ఉన్నాయా.? లేదా అనే అంశంపై అధికారులు స్పష్టత ఇవ్వాలని వారు కోరుతున్నారు.ఇదిలా ఉండగా, సదరు ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థుల నుంచి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. దీంతో భూముల వినియోగం,పాఠశాల నిర్వహణ, ఫీజుల వసూళ్లపై సంబంధిత అధికారులు సమగ్రంగా విచారణ చేపట్టాలని తల్లిదండ్రులు, స్థానికులు కోరుతున్నారు.దేవాలయ ఇనాం భూములు ప్రజా ప్రయోజనాలకు, దేవాలయ అవసరాలకు ఉపయోగపడాల్సి ఉండగా.. వాటిని ప్రైవేట్ సంస్థలకు వినియోగించే పరిస్థితి ఎలా ఏర్పడిందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇంతకాలం ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు ఎందుకు దృష్టి సారించలేదని నిలదీస్తున్నారు.దేవాలయ భూముల రికార్డులను పరిశీలించి, పాఠశాల నిర్వహణకు సంబంధించిన అనుమతులు, భూమి వినియోగ హక్కులు,ఫీజుల వసూళ్లపై విచారణ జరిపి నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ఈవ్యవహారంపై దేవాదాయ,రెవెన్యూ,విద్యాశాఖ అధికారులు స్పందించి వాస్తవాలను వెల్లడించాల్సిన అవసరం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.

# నందిగామ మండలం జంగోనిగూడలో గ్రామ దేవత విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



**షాద్ నగర్,(ప్రజావినికిడి):** గ్రామదేవతల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు. శనివారం నందిగామ మండల పరిధిలోని జంగోనిగూడలో నూతనంగా నిర్మించిన గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్సీ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలకు తన వంతుగా ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్సీకి ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గడ్డల మంజుల యాదగిరి,మాజీ సర్పంచ్ వంకాయల రామన్న,మాజీ ఉపసర్పంచ్ జిల్లెల్ల జనార్దన్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ జిల్లెల్ల దామోదర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లెల్ల బాల్ రెడ్డి, జంగ నరసింహులు, తుమ్మల నర్సిములు, తుప్పుడు కృష్ణ,వీర్లపల్లి సర్పంచ్ చిందం పాండు,మద్దూరి సుధాకర్, బంటారం సుదర్శన్ గౌడ్, జంగిలి కుమార్,జంగ మల్లేష్,జంగ రజనీకాంత్, జంగ శ్రీనివాస్, శేఖర్, ఆంజనేయులు, చందు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ లక్షాలను న్యాయవాదులు పరిరక్షించాలి

**ఐఎఎల్ జాతీయ ప్రధాన కార్యదర్శి బొమ్మగాని ప్రభాకర్ - ఘనంగా యువ న్యాయవాదుల సదస్సు**






**హిమాయత్ నగర్, (ప్రజావినికిడి):** అశేష త్యాగాలతో సాధించుకున్న స్వాతంత్ర్యం, మన రాజ్యాంగ మౌలిక లక్షాలను పరిరక్షించటంలో న్యాయవాదులు మరింత క్రియాశీలంగా వ్యవహరించాలని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఎఎల్) జాతీయ ప్రధాన కార్యదర్శి బొమ్మగాని ప్రభాకర్ పేర్కొన్నారు. బెక్కం భగత్ సేన్ అధ్యక్షతన శనివారం హైదరాబాద్ హిమాయత్ నగర్ అమృత ఎస్టేట్స్ ఐపిసో రాష్ట్ర కార్యాలయంలో జరిగిన ఐఎఎల్ సభ్యత్వ నమోదు సదస్సును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా యువ న్యాయవాదులకు ఐఎఎల్ సభ్యత్వాన్ని అందజేశారు. సామాజిక స్పృహతో చట్టాలను అవగాహన చేసుకుంటేనే సామాన్యులకు న్యాయం జరుగుతుందని, అందుకు న్యాయవాదులు కృషి చేయాలని ప్రభాకర్ అన్నారు. ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాజిక న్యాయం కోసం ఐఎఎల్ నిలబడుతోందని వివరించారు. రంగారెడ్డి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు జి.విప్లవ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సంజీవ రావులు మాట్లాడుతూ, న్యాయవాదుల సంక్షేమం కోసం తమ మద్దతు ఉంటుందన్నారు. ఐఎఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.వి.ఎల్. మాట్లాడుతూ, న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి ఐఎఎల్ నిర్విరామంగా కృషి సలుపుతుందన్నారు.ఈ సందర్భంగా భగత్ సేన్ న్యావాదుల వృత్తి నిపుణత ఎఐ సాంకేతిక వినియోగం అనే అంశంపై ప్రసంగించారు. సమాశంలో న్యాయవాదులు కె.రామ్మూర్తి, బెక్కం జనార్ధన్, వీరబాబు, సంజయ్ కుమార్,భాస్కర్ నాగేశ్వరరావు, లక్ష్మయ్య, దత్తాత్రేయ, ఆకాంక్షరెడ్డి, రిషిత తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ క్యాలెండర్, యూత్ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలి..

**ఆకుల శ్రీనివాస్..**



**హైదరాబాద్,(ప్రజావినికిడి):** జాబ్ క్యాలెండర్, యూత్ డిక్లరేషన్ హామీలను, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, ఉద్యమ నాయకుడు, కాంటెస్టెడ్ కార్పొరేటర్ ఆకుల శ్రీనివాస్ అన్నారు. శనివారం
నిరుద్యోగ యువత కోసం జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించి అమలు చేయాలని, యూత్ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ చంద్రాయనగుట్ట నియోజకవర్గంలో నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ సీతారాం రెడ్డి, సభ్యత్వ నమోదు ఇన్‌చార్జ్ షాయిన్ అఫ్రోజ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ఉప్పుగూడ డివిజన్ నుంచి ప్రారంభమై రక్షాపురం మీదుగా డీఆర్‌డీఎల్ వద్ద ఉన్న అబ్దుల్ కలాం విగ్రహం వరకు కొనసాగింది.ఈ సందర్భంగా కాంటెస్టెడ్ కార్పొరేటర్ ఆకుల శ్రీనివాస్ మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో విద్యార్థులకు, నిరుద్యోగులకు, యువతకు కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని విస్మరించిందని విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను సకాలంలో చెల్లించకపోవడంజాబ్ క్యాలెండర్‌ను అమలు చేయకపోవడం, యూత్ డిక్లరేషన్ హామీలను నెరవేర్చకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారువిద్యార్థులు, నిరుద్యోగులు, యువత సమస్యలను పరిష్కరించే వరకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని,ప్రజా సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తామని అన్నారు. బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు ఇన్‌చార్జ్ షాయిన్ అఫ్రోజ్ మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు.కేజీ నుంచి పీజీ వరకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో గురుకుల విద్యాసంస్థలను విస్తృతంగా ఏర్పాటు చేసి పేద, మధ్యతరగతి విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించారని తెలిపారు. గురుకులాల్లో చదివిన అనేక మంది విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి డాక్టర్లు, ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు, ఇంజనీర్లుగా ఎదిగారని అన్నారు. విద్యార్థుల హక్కులను కాలరాస్తే రాబోయే రోజుల్లో అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. అనంతరం విద్యార్థులు, యువత ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని,జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని, యూత్ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలని నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో చంద్రాయనగుట్ట డివిజన్ అధ్యక్షుడు నరేష్ కుమార్, కంచన్‌బాగ్ డివిజన్ అధ్యక్షుడు షేక్ మొహమ్మద్ ఫజల్, బండ్లగూడ డివిజన్ అధ్యక్షుడు ఫిరోజ్ ఖాన్, బార్కాస్ డివిజన్ అధ్యక్షుడు ఇమ్రాన్, కాంటెస్టెడ్ కార్పొరేటర్ సీహెచ్.సరిత, యువ నాయకులు పవన్ రెడ్డి, సాయి,షేక్ ఇర్ఫాన్, మొహమ్మద్ నదీమ్, మొహమ్మద్ ఆరిఫ్, మొహమ్మద్ కాసిం,సీనియర్ నాయకులు సుల్తాన్ మీర్జా, మూసా,నవాజ్, మహిళా నాయకురాళ్లు అల్వేలు, నాగమణి, అర్చన, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ డిపిఆర్ ను బయట పెట్టాలి.

**ప్రజా సంఘాల నాయకుల డిమాండ్**



**షాద్ నగర్,(ప్రజావినికిడి):** పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం లో భాగమైన లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ కు సంబంధించిన డిపిఆర్ ను బయట పెట్టాలని పౌరహక్కుల సంఘం రాష్ట్రకార్యదర్శి తిరుమలయ్య, కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్, తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కోశాధికారి టీజీ శ్రీనివాస్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు అర్జునప్ప, పాలమూరు అధ్యయన వేదిక జిల్లా కన్వీనర్ కర్ణకోట రవీందర్ లు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,
పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయం నుండి ప్రజలు, ప్రజాసంఘాలు, ప్రజాస్వామిక వాదులు పెద్ద ఎత్తున పోరాటం చేసారు. పాలమూరు కరువును, వలసలను నివారించాలంటే ఈ ప్రాజెక్టు నిర్మాణం ద్వారానే సాధ్యమని ఉద్యమించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత నాటి ప్రభుత్వం పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం యొక్క డిజైన్ మార్చి జూరాల నుండి కాకుండా,శ్రీశైలం నుండి నీటిని ఎత్తి పోయాలని నిర్ణయించింది. అందుకోసం ఆరు రిజర్వాయర్లు నిర్మాణం చేపట్టి చివరిదైన లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ ద్వారా రెండు లక్షల 70 ఎకరాలకు సాగు, తాగు నీరు అందిస్తామని చెప్పి లక్మిదేవిపల్లి రిజర్వాయర్ ను విస్మరించింది. దీనిని నిరసిస్తూ లక్మిదేవిపల్లి రిజర్వాయర్ నిర్మించాలని షాద్ నగర్ ప్రాంతంలో ప్రజలు,ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున్న పోరాటం చేశాయి.వివిధ రూపాలలో ఉద్యమం నిర్మించి అప్పటి ప్రభుత్వం పై వత్తిడి తెచ్చింది. ఆ ఉద్యమంలో అప్పటి కాంగ్రెస్ పార్టీ కూడా కొంత వరకు పాల్గొని రిజర్వాయర్ నిర్మించాలని డిమాండ్ చేసింది.2023 ఎన్నికల్లో ఇక్కడ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే గా శంకర్ ఎన్నికయ్యాడు.
ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం లక్మిదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణం కోసం భూ సేకరణ చేయడానికి నోటిఫికేషన్ ను విడుదల చేసింది, ఇది శుభపరిణామమేకానీ ఇప్పుడు రిజర్వాయర్ సామర్థ్యాన్ని 2.8 టీఎంసీ లుగా పేర్కొనడం అనేక అనుమానాలు కలగక మానదు. ఇంత తక్కువ సామర్థ్యం వల్ల ఎన్ని లక్షల ఎకరాలకు నీరు అందిస్తారు అనేది తెల్వదు.దీనిని కేవలం తాగు నీటి ప్రాజెక్టుగానే పేర్కొవటం విడ్డూరం. నిజంగా ఇది తాగునీటి ప్రాజెక్ట్ మాత్రమే అయితే రైతులకు ఎలాంటి ఉపయోగం ఉండటమే కాకుండా ఈ ప్రాజెక్ట్ అసలు లక్ష్యం దెబ్బతిని పోతుంది.ఈ ప్రభుత్వం కూడా కేవలం పారిశ్రామిక వేత్తలకు అనుకూలంగా, రైతులకు నష్టదాయకంగా వ్యవహరిస్తుందా అనే అనుమానాలు వస్తున్నాయి.
లక్మిదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణం ద్వారా షాద్ నగర్ లో ఏర్పాటు అవుతున్న డేటా సెంటర్లకు నీటిని అందించటం కోసమే ఈ హడావుడి అనకుండా ఉండలేము.ఇప్పటికే ఎలికట్టా మరియు మేకగూడా గ్రామాలలో అదానీ, మైక్రోసాఫ్ట్ డేటా సెంటర్ల నిర్మాణాలు పూర్తి కావస్తున్నాయి. ఇంకా రెండు డేటా సెంటర్లకు అనుమతులు కూడా లభించినట్లు తెలుస్తుంది.ఈ డేటా సెంటర్ల నిర్వాహణకు సర్వర్లను చల్లబర్చుటానికి విపరీతమైన నీటిని వినియోగిస్తారు. మరి అంత నీటిని ఆ పరిశ్రమలు ఎలా సమకూర్చుకుంటాయి? బోర్లు వేస్తే సరిపోదు. బోర్ల ద్వారా నీటిని తిడితే భూగర్భంలో నీరే లేకుండా పోతుంది. ఇప్పుడు లక్మిదేవిపల్లి రిజర్వాయర్ పై ప్రభుత్వం నాయకుల హడావుడి చూస్తుంటే ఈ డేటా సెంటర్లకు నీటిని తరలించడానికి అనే అనుమానాలు కలుగుతున్నాయిఅందువలన వెంటనే లక్మిదేవిపల్లి రిజర్వాయర్ డిపిఆర్ ను బయట పెట్టీ ఈ ప్రాంత రైతులకు ఈ ప్రాజెక్ట్ ఎంత ఉపయోగకరంగా ఉంటుందో తెలియ జెప్పవలసిన బాధ్యత ఈ ప్రభుత్వం పై ఉందని భావిస్తున్నాము.
డిండి ఎత్తిపోతుల పథకం పేరుతో నల్గొండ జిల్లాకు నీటిని తరలించడమంటే పాలమూరు రైతుల నోట్లో మట్టి కొట్టడమే అవుతుంది.ఈ డిండి ఎత్తిపోతుల పథకం ను ప్రజా ప్రతినిధులు అందరూ వ్యతిరేకించాలి.ప్రాణహిత చేవెళ్ల ద్వారా పాలమూరు రంగారెడ్డి ద్వారా లక్ష్మీదేవిపల్లికి నీటిని తరలించి చేవెళ్ల,పరిగి, వికారాబాద్,తాండూర్,షాద్ నగర్,మహేశ్వరం నల్గొండ రైతాంగానికి సాగునీరు, తాగునీరుద్దించాలని డిమాండ్ చేశారు.

# చలో ఏటూరునాగారం ఐటిడిఏ ముట్టడి విజయవంతం చెయ్యండి



**వాజేడు,(ప్రజావినికిడి):**
ఛలో ఏటూరునాగారం ఐటిడిఎ, ఆదివాసీ మార్చ్ కొరకు ములుగు జిల్లా వాజేడు మండలంలో పర్యటన.ములుగు జిల్లా వాజేడు మండలంలొ తుడుందెబ్బ రాష్ట్ర జిల్లా కమిటీల ఆధ్వర్యంలో చలో ఏటురునాగారం ఐటిడిఎ,
ల ముట్టడి కార్యచరణలో భాగంగా వాజేడులో కొమరం భీం విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించి కరపత్రం పోస్టర్ ఆవిష్కరణ చేసిన తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మైపతి అరుణ్ కుమార్ అనంతరం మాట్లాడుతూ, ఐటీడీఏ,ల ముట్టడి కేవలం ఆదివాసుల ఉనికి కొరకు కాదని ఆదివాసీల నీళ్లు నిధులు నియామకాలు ఐటీడీఏ లోనే జరగాలని ప్రభుత్వానికి ఈ ఈ ముట్టడి ద్వారా బలంగా తెలియాలని అన్నారు
మన హక్కుల్ని మనమే కాపాడుకోవాలని అన్నారు సెప్టెంబర్ 7 న జరిగే ఆదివాసీ మార్చ్ కి భారీ ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి కోరగట్ల లక్ష్మనరావు జిల్లా కార్యదర్శి పాయం కోటేశ్వరరావు, రాష్ట్ర నాయకులు జానకి రమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎట్టి చంద్రశేఖర్,జిఎస్పీ,మండల అధ్యక్షులు పదశీ సుధాకర్,జిల్లా ప్రధాన కార్యదర్శి జజ్జరి సత్యనారాయణ, ఆదివాసీ నవ నిర్మాణ సేనా మండల అధ్యక్షులు మోడెం నాగరాజు కృష్ణాపురం సర్పచ్ విజయ బాబు,సంతోష్, నాన్నబాబు, చాప లక్ష్మణ్, మూడేం జెనర్ధన్,ఆదివాసీ నాయకులు పాల్గొన్నారు.

**గ్రామాల్లో కరపత్రాల పంపిణి**

ఛలో ఏటూరునాగారం ఐటిడిఎ ముట్టడి ములుగు జిల్లా వాజేడు మండలం పెద్దగొల్లగూడెం లొ పర్యటిస్తున్న తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మైపతి అరుణ్ కుమార్,
ఆదివాసీ హక్కులను ప్రభుత్వాలు కాలం గడిచిన కొద్ది కాలరాస్తున్నారు సెప్టెంబర్ 7 ఏటూరునాగారం సెప్టెంబర్ 16 ఉట్నూర్ సెప్టెంబర్ 21 భద్రాచలం సెప్టెంబర్ 28 మన్ననూరు లొ జరిగే ఆదివాసి మార్చ్ కి భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేద్దామన్నారు.
ఈ కార్యక్రమం లొ ఆదివాసీ నాయకులు పెద్దగొల్లగూడెం గ్రామ పెద్దలు కోరం రాఘవేంద్రరావు, గొంది రామలక్ష్మణ్ పాయం శ్రీనివాస్ పూనెం షర్వేశ్వరావు,యువత నికేతన్, మొరళి, రాంప్రసాద్,గోపి శశిధర్,వెంకటేశ్వర్లు, మనోజ్,అనిల్, నందు తదితరులు పాల్గొన్నారు

# గ్లోబల్ ట్యాక్స్ రంగంలో విద్యార్థులు, యువ ప్రొఫెషనల్స్‌కు అంతర్జాతీయ కెరీర్ అవకాశాలు




**హైదరాబాద్,(ప్రజావినికిడి):** గ్లోబల్ ట్యాక్స్ రంగంలో విద్యార్థులు, యువ ప్రొఫెషనల్స్‌కు అంతర్జాతీయ కెరీర్ అవకాశాలను అందించడమే లక్ష్యంగా గ్యాన్‌ట్రెక్ అకాడమీ, తెలంగాణ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్స్ అసోసియేషన్ తో కలిసి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు సంస్థల ప్రతినిధులు పేర్కొన్నారు. శనివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బ్రోచర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గ్యాన్‌ట్రెక్ అకాడమీ వ్యవస్థాపకురాలు అలాగే మెంటర్ సి ఏ, ఈఏ శీతల్ రాజ్‌పురోహిత్ తెలంగాణ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డా. జయరాం మాట్లాడుతూ, భారతదేశంలోని విద్యార్థులు, ప్రొఫెషనల్స్‌కు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన కెరీర్ మార్గాలను పరిచయం చేయడమే గ్యాన్‌ట్రెక్ లక్ష్యమని తెలిపారు.ప్రత్యేకంగా అమెరికా ట్యాక్స్ రంగంలో కెరీర్‌ను నిర్మించాలనుకునే వారికి యు ఎస్ ఎన్రోల్డ్ ఏజెంట్ యు ఏ క్రి ఒక ముఖ్యమైన ప్రొఫెషనల్ అవకాశంగా నిలుస్తుందని పేర్కొన్నారు. యు ఏ క్రిడెన్షియల్ ద్వారా అమెరికా ఐ ఆర్ఎస్ ముందు పన్ను చెల్లింపుదారులకు ప్రాతినిధ్యం వహించే ప్రొఫెషనల్ గుర్తింపు లభిస్తుందని తెలిపారు.
భారతదేశం నుంచే యు ఎస్ ట్యాక్స్ రంగంలో గ్లోబల్ కెరీర్‌ను నిర్మించాలనుకునే యువతకు సరైన మార్గదర్శకత్వం, ప్రాక్టికల్ స్కిల్స్, పరిశ్రమకు అనుగుణమైన శిక్షణ అందించడమే గ్యాన్‌ట్రెక్ అకాడమీ ప్రధాన ఉద్దేశమని తెలిపారు.యు ఎస్ క్రిడెన్షియల్ సాధించిన వారికి భారతదేశంలో ప్రారంభ స్థాయిలో రూ.56 లక్షల వార్షిక వేతన ప్యాకేజీలతో కెరీర్ అవకాశాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.
12వ తరగతి, అంతకంటే పై విద్యార్హత కలిగిన విద్యార్థులు, వర్కింగ్ ప్రొఫెషనల్స్,సిఏ ఆస్పిరెంట్స్,ఈఏ కెరీర్ మార్గాన్ని ఎంచుకోవచ్చని తెలిపారు.ఈ ఏ పరీక్షలు మూడు పేపర్లుగా ఉండి, 100 శాతం ఏంసిక్యూ ఆధారంగా ఉంటాయని, సగటున ఆరు నెలల్లో ఈ ఏ క్రీడెన్షియల్ సాధించే దిశగా శిక్షణ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. మిగతా వివరాల కోసం8520050101, 9441792625, 8096620051 నెంబర్స్ లలో సంప్రదించాలని కోరారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనపై మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తీవ్ర ఆగ్రహం

**షాద్‌నగర్,(ప్రజావినికిడి):** కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో అన్ని రంగాల్లో విఫలమైందని మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ ఆరోపించారు.మాజీ సీఎం కేసీఆర్‌ను విమర్శించడంపైనే సీఎం రేవంత్ రెడ్డి దృష్టి పెట్టారని,రాష్ట్ర పాలనపై మాత్రం సరైన శ్రద్ధ చూపడం లేదని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం పాలన తీరును నిరసిస్తూ షాద్‌నగర్ చౌరస్తాలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి,అనంతరం పట్టణంలో భారీ ర్యాలీ చేపట్టారు.ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ మాట్లాడారు. అధికారంలోకి రాకముందు ప్రజలకు ఇచ్చిన 420 హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం మరిచిపోయిందని అంజయ్య యాదవ్ విమర్శించారు. పేరుకే ప్రజా పాలన అని చెబుతున్నప్పటికీప్రజల సమస్యలను పట్టించుకునే పరిస్థితి లేదన్నారు.
రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,అయినా ప్రభుత్వం స్పందించడం లేదని అన్నారు.



**కెసిఆర్ హయాంలో విద్యా రంగానికి ప్రాధాన్యత**

కేసీఆర్ ప్రభుత్వ హయాంలో విద్యా రంగానికి ప్రాధాన్యత ఇచ్చి విద్యార్థులకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామని తెలిపారు. ప్రస్తుతం ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో విద్యార్థులు ఇబ్బందులుఎదుర్కొంటున్నారనిపాలిటెక్నిక్ విద్యకు సంబంధించిన నిర్ణయాలు కూడా విద్యార్థులు,తల్లిదండ్రులు,అధ్యాపకుల్లో ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు.విద్యా వ్యవస్థను బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం దానిని నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. అదేవిధంగా నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని అన్నారు.ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. రైతు సంక్షేమం విషయంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అంజయ్య యాదవ్ ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో రైతుబంధు,రైతుబీమా,మిషన్ కాకతీయ వంటి కార్యక్రమాలతో పాటు వివిధ వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేశామని గుర్తు చేశారు.ప్రస్తుతం రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులు,ఉద్యోగులు ఇలా అన్ని వర్గాల ప్రజలు సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు. సొంత జిల్లాకు సాగునీరు అందించలేని పరిస్థితిలో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని విమర్శించారు.రాష్ట్ర ప్రయోజనాలు, ప్రజల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ పాలనతో విసిగిపోయిన ప్రజలు గత ప్రభుత్వ పాలనను గుర్తు చేసుకుంటున్నారని అన్నారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు, విద్యార్థులు, యువత భారీ సంఖ్యలో ర్యాలీ నిర్వహించారు. చౌరస్తాలో నిరసన చేపట్టి కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, రవీందర్ యాదవ్,మాజీ ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబల్ నాయక్‌తో పాటు మాజీ మార్కెట్ చైర్మన్లు,మాజీ మున్సిపల్ చైర్మన్లు,మాజీ ఎంపీపీలు,మాజీ జడ్పీటీసీలు, మాజీ పీఏసీఎస్ చైర్మన్లు,మాజీ గ్రంథాలయ చైర్మన్లు,మాజీ వైస్ చైర్మన్లు,మాజీ వైస్ ఎంపీపీలు, బీఆర్ఎస్ మండల,గ్రామ, మున్సిపాలిటీ,వార్డు అధ్యక్షులు, ప్రస్తుత మాజీ సర్పంచులు,కౌన్సిలర్లు,మాజీ కౌన్సిలర్లు,మాజీ ఎంపీటీసీలు,మాజీ ప్రజాప్రతినిధులు,బీఆర్ఎస్ యువత,అనుబంధ విభాగాల నాయకులు,కార్యకర్తలు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థి,యువ పోరుబాట కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..



**ఎల్బీనగర్,(ప్రజావినికిడి):**
బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిశానిర్దేశం మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనా వైఫల్యాలను,యువతకు ఇచ్చిన 420 హామీల అమలులో జరిగిన మోసాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో "విద్యార్థి,యువ పోరుబాట" కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.దానిలో భాగంగా శనివారం రోజు గడ్డి అన్నారం డివిజన్ పరిధిలోని వివి నగర్ బస్ స్టాప్ నుంచి దిల్ సుఖ్ నగర్ ప్రధాన రహదారి వరకు నిరుద్యోగ యువకులు,బారాస నాయకులు,మహిళలు,పార్టీ కార్యకర్తలచే భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు,యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.అలాగే ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే అమలు చేయాలని,జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలని,యూత్ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు భవాని ప్రవీణ్ కుమార్,సాగర్ రెడ్డి,జిట్టా రాజశేఖర్ రెడ్డి,రమేష్ ముదిరాజ్ సీనియర్ నాయకులు బిచేనేపల్లి వెంకటేశ్వరరావు,శ్రీశైలం యాదవ్,రమణారెడ్డి,శైలజ,విజయ,గండిసన్ని యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## టీజీఈ జేపీసీ రంగారెడ్డి జిల్లా చలో హైదరాబాద్ సన్నాహక సమావేశం




**రంగారెడ్డి,(ప్రజావినికిడి):**శనివారం రోజు టీజీఈ జేఏసీ రంగారెడ్డి జిల్లా ఊటు యశ్వంత్ చైర్మన్ అలాగే డాక్టర్ రామారావు, కన్వీనర్ ఆధ్వర్యంలో హైదరాబాద్ మసాబ్ ట్యాంక్‌లోని రంగారెడ్డి జిల్లా టీఎన్జీవో భవన్‌లో,2026 సెప్టెంబర్ 10న నిర్వహించనున్న టీజీఈజేఏసీ "చలో హైదరాబాద్" కార్యక్రమంకు సంబంధించి సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో రంగారెడ్డి జిల్లాకు చెందిన ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు అనుబంధ సంఘాల సభ్యులను పెద్ద సంఖ్యలో సమీకరించి "చలో హైదరాబాద్" కార్యక్రమంలో పాల్గొనేలా చేయడంపై విస్తృతంగా చర్చించారు.అలాగే, కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జిల్లాలోని వివిధ నియోజకవర్గాల్లో నియోజకవర్గాల వారీగా పర్యటనలు, విస్తృత ప్రచారం సమీకరణ కార్యక్రమాలు నిర్వహించేందుకు కార్యాచరణపై చర్చించారు.ఈ సమావేశానికి టీజీఈజేఏసీ చైర్మన్ శ్రీ ఉటు యశ్వంత్, కన్వీనర్ డా.కె. రామారావు, కో-కన్వీనర్ శ్రీనేష్ కుమార్ నోరి, నూతనకంటి వెంకట్, శ్రీనివాస్ తదితర జిల్లా నాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఉద్యోగులు అనుబంధ సంఘాలన్నీ సమిష్టిగా కృషి చేసి,టీజీఈ జేఏసీ "చలో హైదరాబాద్" కార్యక్రమాన్ని విజయవంతం చేసి, పెద్ద ఎత్తున నిర్వహించాలని పిలుపునిచ్చారు.

# ఉత్తమ ఫలితాలు సాధించిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం

## జడ్పీహెచ్ఎస్ కొడపాకలో ఘనంగా గురుపూజోత్సవం

**పాపన్నపేట (ప్రజావినికిడి):** గురుపూజోత్సవాన్ని పురస్కరించుకుని పాపన్నపేట మండలం కొడపాక గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించడంలో విశేష కృషి చేసిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. జడ్పీహెచ్ఎస్, ఎంపీపీఎస్ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులను ప్రధానోపాధ్యాయురాలు కొండవీటి ఆరోగ్యం సన్మానించి అభినందించారు.
ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు కొండవీటి ఆరోగ్యం మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడంలో ఉపాధ్యాయుల కృషి ఎంతో అభినందనీయమన్నారు. ఉపాధ్యాయుల అంకితభావంతోనే పాఠశాల విద్యార్థులు మంచి ప్రతిభ కనబరుస్తూ తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకుంటున్నారని పేర్కొన్నారు. ఇలాంటి ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు తమ పాఠశాలలో పనిచేయడం తనకు ఎంతో గర్వకారణమని అన్నారు.
ప్రతిభకు నిదర్శనంగా పదో తరగతి ఫలితాలు
2024-25, 2025-26 విద్యా సంవత్సరాల్లో పదో తరగతి విద్యార్థినులు ఉత్తమ ఫలితాలు సాధించి మెదక్ జిల్లా పాపన్నపేట మండలంతో పాటు జిల్లా స్థాయిలోనూ ప్రతిభను చాటారని తెలిపారు. విద్యార్థులు సాధించిన విజయాల వెనుక ఉపాధ్యాయుల నిరంతర కృషి, మార్గదర్శకత్వం ఉందన్నారు.అదేవిధంగా పీరియాడిక్ టేబుల్ సాధనలో విద్యార్థులు ప్రతిభ



కనబరిచి గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించడం పాఠశాలకు, గ్రామానికి గర్వకారణమని పేర్కొన్నారు.

**గురువుల బాటలో నడవాలి**

స్థానిక సర్పంచ్ మాట్లాడుతూ, విద్యార్థులు ఉత్తమ గురువుల శిక్షణలో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులకు, గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, నీతి,నిబద్ధతతో కొనసాగించే వృత్తిగా అభివర్ణించారు.
ఉత్తమ విద్యార్థులను తీర్చిదిద్దడంలో గురువుల పాత్ర ఎంతో గొప్పదని, విద్యార్థులు తమ గురువుల ఆదర్శాలను అందిపుచ్చుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు.



**డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను ఆదర్శంగా తీసుకోవాలి**

గురుపూజోత్సవం సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించారు. ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ఎంత ఎదిగినా ఒదిగి ఉండే గుణాన్ని అలవర్చుకోవాలని సూచించారు. విద్యతో పాటు మంచి వ్యక్తిత్వాన్ని నిర్మించుకుని, స్వశక్తిపై నిలబడే విధంగా విద్యార్థులు ఎదగాలని ఆకాంక్షించారు.
సమాజానికి, దేశానికి ఉపయోగపడే గొప్ప పౌరులుగా, ఆదర్శవంతమైన వ్యక్తులుగా విద్యార్థులు తీర్చిదిద్దుకోవాలని ఉపాధ్యాయులు సూచించారు. అనంతరం జడ్పీహెచ్ఎస్, ఎంపీపీఎస్ పాఠశాలల ఉపాధ్యాయులను ప్రధానోపాధ్యాయురాలు కొండవీటి ఆరోగ్యం ఘనంగా సన్మానించారు.

# చేయూత పెన్షన్లు అప్లై చేసుకునేవారికి శుభవార్త..

## కీలక వెసులుబాటు!




**రంగారెడ్డి,(ప్రజావినికిడి):**
తెలంగాణ ప్రభుత్వం చేయూత పథకం కింద కొత్త సామాజిక పింఛన్ల విషయంలో మరో శుభావార్త చెప్పింది.కొత్త సామాజిక పించన్ల దరఖాస్తుల విషయంలో ముఖ్యమైన స్పష్టీకరణ ఇచ్చింది. దరఖాస్తు చేసేటప్పుడు అవసరమైన ధ్రువీకరణ పత్రాలు వెంటనే అందుబాటులో లేకపోయినా సరే ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సెర్ప్ తెలిపింది. అయితే దరఖాస్తులను పరిశీలించే సమయంలో మాత్రం సంబంధిత ధ్రువపత్రాలను తప్పనిసరిగా సమర్పించాలని సూచించింది.

**అర్హులైన వ్యక్తులు సులభంగా దరఖాస్తు చేసుకునే అవకాశం:**ఈ నిర్ణయం వల్ల చాలామంది అర్హులైన వ్యక్తులు సులభంగా దరఖాస్తు చేసుకునే అవకాశం ఏర్పడింది.గీత కార్మికుల విషయంలో ఆబ్కారీ శాఖ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ధ్రువీకరణ పత్రం లేకపోయినా ఆధార్ కార్డు, రేషన్ కార్డుతోనే దరఖాస్తు చేసుకోవచ్చు. ఒంటరి మహిళలకు తహసీల్దారు ధ్రువపత్రం, దివ్యాంగులకు సదరం లేదా యూడీఐడీ, చేనేత కార్మికులకు సంబంధిత శాఖ సహాయ డైరెక్టర్ ధ్రువీకరణ పత్రం అవసరం.

**సెప్టెంబర్ 15వరకు చేయూత పించన్ల దరఖాస్తు గడువు పొడిగింపు:**ఈ పత్రాలు దరఖాస్తు సమయంలో లేకపోయినా సమస్య లేదు. కానీ ఎంపిక ప్రక్రియలో వాటిని సమర్పించకపోతే దరఖాస్తు తిరస్కరించబడే అవకాశం ఉంది. గతంలో పింఛను పొందినా ఏదైనా కారణంతో నిలిపివేయబడిన వారు కూడా కొత్తగా దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు స్పష్టం చేశారు. చేయూత పింఛన్ల దరఖాస్తులకు మొదట జూలై 31వరకు గడువు ఉంది.అయితే చాలా మంది ఇంకా దరఖాస్తు చేయలేదని గమనించి ప్రభుత్వం సెప్టెంబర్ 15వరకు గడువును పొడిగించింది.

**ఆగస్టు 9 నుంచి ఐదు కేటగిరీల్లో దరఖాస్తుల స్వీకరణ** ఆగస్టు 9 నుంచి ఐదు కేటగిరీల్లో దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, పట్టణాలు, నగరాల్లో బిల్ కలెక్టర్లు క్షేత్రస్థాయి పరిశీలన చేసి అర్హులను ఎంపిక చేస్తారు.ఆగస్టు 30 వరకు ఇప్పటికే 4.34 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో వితంతువుల నుంచి మాత్రమే 2.64 లక్షల దరఖాస్తులు వచ్చాయి. గడువు పొడిగింపు వల్ల మరో 50 వేలకు పైగా దరఖాస్తులు రావచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు.
రాష్ట్రప్రభుత్వం కొత్తగా 2.50 లక్షల మందికి చేయూత పింఛన్లు మంజూరు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.ఈ నిర్ణయాలు అర్హులైన పేదలకు, ముఖ్యంగా వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, గీత కార్మికులు, చేనేత కార్మికులకు పెద్ద ఉపశమనం కలిగిస్తాయి. ధ్రువపత్రాలు సమయానికి సిద్ధం కాకపోయినా ముందుగా దరఖాస్తు చేసుకుని తర్వాత పత్రాలు సమర్పించే అవకాశం ఉండటం వల్ల అనేక మంది ప్రయోజనం పొందగలుగుతారు. అర్హులైనవారు సెప్టెంబర్ 15లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

# దేశంలోనే అతిపెద్ద ఏఐ డేటా సెంటర్

**264 ఎకరాల్లో భారీ ప్రాజెక్ట్...**

**హైదరాబాద్‌లో టీసీఎస్ రూ.70వేల కోట్ల పెట్టుబడి**

**గ్రీన్ ఎనర్జీ, వాటర్-న్యూట్రల్ డిజైన్‌తో క్యాంపస్**

**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కీలక సమావేశం**

**దేశానికే ఇది చారిత్రాత్మక ప్రాజెక్టు: సిఎం రేవంత్**

**హైదరాబాద్ సెప్టెంబర్:05 (ప్రజావినికిడి):** హైదరాబాద్‌లో భారీ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటుకు టీసీఎస్ అనుబంధ సంస్థ హైపర్‌వాల్ట్ ఏకంగా రూ.70,000 కోట్ల వరకు పెట్టుబడి పెట్టనుంది. ఈ ప్రాజెక్ట్‌తో వేలాది మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉండటంతో పాటు, హైదరాబాద్‌కు గ్లోబల్ ఏఐ రంగంలో మరింత కీలక స్థానం దక్కనుంది. పీటీఐ కథనం ప్రకారం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) అనుబంధ సంస్థ హైపర్‌వాల్ట్ హైదరాబాద్‌లో 264 ఎకరాల భూమిని దక్కించుకున్నట్లు శనివారం ప్రకటించింది. ఇక్కడ భారీ స్థాయిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) డేటా సెంటర్ క్యాంపస్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ ప్రాజెక్ట్ కోసం హైపర్‌వాల్ట్, దాని భాగస్వాములు కలిసి రూ.70,000 కోట్ల వరకు పెట్టుబడి పెట్టనున్నారు.

ఈ డేటా సెంటర్ సామర్థ్యం గరిష్ఠంగా 1 గిగావాట్ (జీడబ్ల్యూ) వరకు ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా ఏఐ కంపెనీలు, హైపర్‌స్కేలర్లు ఉపయోగించుకునేలా దీన్ని ప్రత్యేకంగా రూపొందించనున్నారు. అధిక సామర్థ్యం ఉన్న కంప్యూటింగ్ సిస్టమ్స్‌ను నిర్వహించేందుకు లిక్విడ్-కూల్డ్ టెక్నాలజీతో ఈ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు కంపెనీ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. ఈ ప్రాజెక్ట్ వల్ల హైదరాబాద్ ప్రాంతంలో నేరుగా, పరోక్షంగా వేలాది ఉద్యోగాలు వస్తాయని హైపర్‌వాల్ట్ తెలిపింది. ఈ మౌలిక సదుపాయాలను నిర్మించి నిర్వహించేందుకు హైపర్‌వాల్ట్, దాని భాగస్వాములు కలిసి రూ.70,000 కోట్ల వరకు పెట్టుబడి పెట్టనున్నారు. కస్టమర్ల అవసరాలు, టెక్నాలజీలో వచ్చే మార్పులను బట్టి ఈ ప్రాజెక్ట్‌ను దశలవారీగా చేపట్టనున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఈ ప్రాజెక్ట్‌ను రాష్ట్రానికి, దేశానికి "చారిత్రాత్మకమైనది"గా అభివర్ణించారు. ఏఐ విప్లవంలో హైదరాబాద్ ఇప్పుడు ప్రపంచ స్థాయిలో ముందంజలో ఉందని ఆయన అన్నారు. ముఖ్యంగా ఏఐకి



అవసరమైన మౌలిక సదుపాయాలపై హైదరాబాద్ దృష్టి పెడుతోందని చెప్పారు. "ఈ దశాబ్దం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ది. ఏఐ మోడల్స్, వాటిని నడిపించే కంప్యూటింగ్ సామర్థ్యం వేగంగా ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలుగా మారుతున్నాయి. ఈ కంప్యూటింగ్ సదుపాయం తెలంగాణలో ఉండటం మనకు ఒక అదనపు ప్రయోజనం" అని రేవంత్ రెడ్డి అన్నారు. డేటా సెంటర్ క్యాంపస్ నిర్మాణంలో గ్రీన్ ఎనర్జీని ఉపయోగించడంతో పాటు, నీటి వినియోగాన్ని సమతుల్యం చేసే డిజైన్ విధానాలను పాటించనున్నట్లు కంపెనీ తెలిపింది. టీసీఎస్ సీఈఓ, మేనేజింగ్ డైరెక్టర్ కె. కృతివాసన్ మాట్లాడుతూ, ఈ ప్రాజెక్ట్ తమ "ఇన్‌ఫ్రాస్ట్రక్చర్-టు-ఇంటెలిజెన్స్" వ్యూహాన్ని మరింత ముందుకు తీసుకెళ్తుందని చెప్పారు. ఏఐకి సిద్ధంగా ఉండే మౌలిక సదుపాయాలను టీసీఎస్ క్లౌడ్, ఏఐ, ఎంటర్‌ప్రైజ్ సామర్థ్యాలతో కలిపి ఈ ప్రాజెక్ట్‌ను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు.

"ప్రపంచవ్యాప్తంగా ఉన్న కస్టమర్ల అవసరాలను తీర్చేందుకు హైదరాబాద్‌కు అవసరమైన స్థాయి, ప్రతిభ, టెక్నాలజీ ఎకోసిస్టమ్ ఉన్నాయి" అని కృతివాసన్ అన్నారు. ఈ భారీ పెట్టుబడి ద్వారా ఏఐ, డేటా సెంటర్ల రంగంతోపాటు విద్యుత్, కూలింగ్, నెట్‌వర్కింగ్, నిర్మాణం, ఇంజినీరింగ్, ఆపరేషన్స్ వంటి అనుబంధ రంగాల్లో కొత్త అవకాశాలు ఏర్పడనున్నాయి. పర్యావరణానికి అనుకూలంగా గ్రీన్ ఎనర్జీ, వాటర్-న్యూట్రల్ డిజైన్‌తో ఈ క్యాంపస్‌ను అభివృద్ధి చేయనున్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన చర్చలకు 2026 జనవరిలో దావోస్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, టాటా సన్స్ చైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ మధ్య జరిగిన సమావేశం నాంది పలికింది. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం, టీసీఎస్ ప్రతినిధులతో పలుమార్లు చర్చలు జరిపి కొద్ది నెలల్లోనే ప్రాజెక్టును కార్యరూపంలోకి తీసుకొచ్చాయి. దేశంలోని మరో ఐదు రాష్ట్రాల నుంచి పోటీ ఉన్నప్పటికీ తెలంగాణ ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును సాధించింది. ఈ ప్రాజెక్టుతో హైదరాబాద్‌ను గ్లోబల్ ఏఐ, డేటా సెంటర్ హబ్‌గా తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ లక్ష్యం మరింత చేరువైంది. ఈ కీలక సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ప్రభుత్వ సలహాదారు కె. రామకృష్ణారావు, ఇన్వెస్ట్ తెలంగాణ సీఈఓ బి.అజిత్‌రెడ్డి, టీజీఐఐసీ ఎండీ కె. శశాంక, పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శి కృష్ణాదిత్య, డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ నిఖిల్ చక్రవర్తి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఈనెల 7 నుంచి అసెంబ్లీ సమావేశాలు

### అధికారులకు కీలక సూచనలు చేసిన స్పీకర్, చైర్మన్




**హైదరాబాద్ సెప్టెంబర్:05(ప్రజావినికిడి):** సోమవారం నుంచి తెలంగాణ అసెంబ్లీ, శాసనమండలి వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సభ లోపల, బయట ప్రశాంత వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశించారు. సభ్యులు కోరిన సమాచారాన్ని సాధ్యమైనంత త్వరగా అందించాలని అధికారులకు సూచించారు. సమావేశాల నిర్వహణ, వసతులు, భద్రతా ఏర్పాట్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి శాసన వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఆర్థిక శాఖ అధికారులు, డీజీపీ, పోలీసు ఉన్నతాధికారులు హాజరయ్యారు. గత సమావేశాల కంటే వేగంగా, సమన్వయంతో పనిచేయాలని అధికారులకు ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సూచించారు. ఈసారి అసెంబ్లీ సమావేశాలు హాట్ హాట్‌గా జరిగే అవకాశం ఉందని గుత్తా అన్నారు. సభకు సంబంధించిన అన్ని శాఖల అధికారులు సమావేశాల సమయంలో అందుబాటులో ఉండాలని శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆదేశించారు. సభ్యులకు అందించే మెటీరియల్‌ను తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో ముందుగానే అందించాలని సూచించారు. సభ లోపల, బయట ప్రశాంత వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని స్పీకర్, ఛైర్మన్ ఆదేశాలు జారీ చేశారు. ధర్నాలు, రాస్తారోకోలు జరగకుండా పోలీసు శాఖ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంటెలిజెన్స్ సమాచారం వేగంగా అసెంబ్లీ అధికారులకు చేరేలా సమన్వయం చేయాలని ఆదేశించారు. సమావేశాల నిర్వహణ కోసం నోడల్ అధికారులను నియమించాలన్నారు. సభ్యుల ప్రశ్నలకు సంబంధించిన సమాధానాలను ఒకరోజు ముందే అందించాలని అధికారులను మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు. ప్రతి శాఖ నుంచి ఒక అధికారి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఉభయ సభల సమావేశాలు ప్రభుత్వ కార్యనిర్వాహక వ్యవస్థ సమర్థతకు నిదర్శనమని శ్రీధర్ బాబు అన్నారు. ప్రభుత్వం తరఫున సమావేశాలకు పూర్తి స్థాయిలో సహకారం అందిస్తామని శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు. ఈ వర్షాకాల సమావేశాల్లో పలు కీలక బిల్లులు ప్రవేశపెట్టడంతో పాటు, ప్రజలు ఎదుర్కొంటున్న పలు ముఖ్యమైన సమస్యలపై సుదీర్ఘంగా చర్చించే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు, ప్రజా సమస్యలపై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు విపక్షాలు కూడా సిద్ధమవుతున్నాయి. దీంతో ఈసారి వర్షాకాల సమావేశాలు వాడీవేడిగా సాగే సూచనలు కనిపిస్తున్నాయి. వర్షాకాల సమావేశాలు ఎన్ని రోజుల పాటు కొనసాగుతాయనేది బిజినెస్ అడ్వైజరీ కమిటీ-బీఏసీ సమావేశంలో నిర్ణయించనున్నారు. రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు, కొత్త బిల్లుల ఆమోదం లాంటివి ప్రభుత్వ అజెండాగా ఉంటాయి.

## కేటీఆర్‌కు తృటిలో తప్పిన ప్రమాదం..

### కారును ఢీకొట్టిన లారీ

**హైదరాబాద్ సెప్టెంబర్:05 (ప్రజావినికిడి):** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తృటిలో రోడ్డు ప్రమాదం నుంచి బయటపడ్డారు. కరీంనగర్‌కు వెళుతుండగా శనివారం ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఆయన ప్రయాణిస్తున్న కారు పాక్షికంగా దెబ్బతిన్నప్పటికీ, కేటీఆర్‌కు ఎలాంటి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. కరీంనగర్‌లో నిర్వహించ తలపెట్టిన విద్యార్థి, యువజన సదస్సులో పాల్గొనేందుకు కేటీఆర్ శనివారం బయలుదేరారు. మార్గమధ్యలో



అలుగునూరు వద్ద ఆగగా, పార్టీ కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అక్కడ కార్యక్రమం ముగించుకుని ప్రయాణం తిరిగి ప్రారంభమైన వెంటనే, కారుకు సమాంతరంగా వెళుతున్న ఒక లారీ వేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ ఘటనలో కారు వెనుక భాగంలోని డోర్ తీవ్రంగా దెబ్బతింది. ప్రమాద సమయంలో కేటీఆర్ కారులోనే ఉన్నప్పటికీ, ఆయన సురక్షితంగా బయటపడటంతో పార్టీ శ్రేణులు ఊపిరి పీల్చుకున్నాయి. కేటీఆర్ ప్రయాణాల్లో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం ఇదే మొదటిసారి కాదు. ఈ ఏడాది జులైలో జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్ వద్ద ఆయన కాన్వాయ్‌లోని రెండు కార్లు ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఆ ప్రమాదంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు గాయాలయ్యాయి.

## ఏపీలో మున్సిపల్ పోరుకు కొత్త రూల్స్..

### బ్యాలెట్ బదులు ఈవీఎంలు

**అమరావతి సెప్టెంబర్:05 (ప్రజావినికిడి):** ఆంధ్రప్రదేశ్‌లో జరగబోయే మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. దశాబ్దాలుగా కొనసాగుతున్న బ్యాలెట్ పత్రాల విధానానికి స్వస్తి పలికి, ఇకపై ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లు (ఈవీఎంలు) వాడాలని నిర్ణయించింది. ఓటర్లకు తొలిసారిగా 'నోటా' (నన్ ఆఫ్ ది ఎబౌవ్) ఆప్షన్‌ను కూడా అందుబాటులోకి తెచ్చింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం శనివారం నూతన నిబంధనలతో కూడిన మూడు కీలక జీవోలను జారీ చేసింది. డిప్యూటీ మేయర్ ఎన్నికకు సంబంధించి ప్రభుత్వం కఠిన నిబంధనలను ప్రవేశపెట్టింది. మున్సిపల్ కార్పొరేషన్ తొలి సమావేశం జరిగిన 15 రోజుల్లోగా డిప్యూటీ మేయర్ ఎన్నిక పూర్తి చేయాలని స్పష్టం చేసింది. ఎన్నికకు ఒకరోజు ముందే పార్టీలు తమ కౌన్సిలర్లకు విప్ జారీ చేయాలి. విప్‌ను ధిక్కరించిన వారి సభ్యత్వాన్ని తక్షణమే రద్దు చేస్తారు. ఒకవేళ ఓట్లు సమానంగా వస్తే, లాటరీ ద్వారా విజేతను ప్రకటిస్తారు. ఏదైనా కారణంతో డిప్యూటీ మేయర్ పదవి ఖాళీ అయితే, ఆరు నెలల్లోగా ఉప



ఎన్నిక నిర్వహించాల్సి ఉంటుంది.

తాజా నిబంధనల ప్రకారం, నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థులకు డిపాజిట్ మొత్తాలను కూడా ఖరారు చేశారు. మేయర్, కార్పొరేటర్ స్థానాలకు పోటీ చేసే జనరల్ కేటగిరీ అభ్యర్థులు రూ.5,000, ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులు రూ.2,500 డిపాజిట్‌గా చెల్లించాలి. అభ్యర్థులు తమ ఆస్తులు, అప్పులు, విద్యార్హతలు, నేరచరిత్రకు సంబంధించిన వివరాలతో నోటరీ చేసిన అఫిడవిట్‌ను తప్పనిసరిగా సమర్పించాల్సి ఉంటుంది. ఒక అభ్యర్థి గరిష్ఠంగా నాలుగు సెట్ల నామినేషన్ పత్రాలను దాఖలు చేయవచ్చు.

ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ (సవరణ) చట్టం-2026 (యాక్ట్ నం. 22) ఆగస్టు 28 నుంచే అమల్లోకి వచ్చినట్లు ప్రభుత్వం జీవో నం. 210లో పేర్కొంది. పోలింగ్ కేంద్రాల్లో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకునేలా ప్రిసైడింగ్ అధికారికి అధికారాలు కల్పించారు.

ఇదే సమయంలో, కడప నగరపాలక సంస్థలో డివిజన్ల పునర్విభజన ప్రక్రియను కూడా ప్రభుత్వం ప్రారంభించింది. ప్రస్తుతం ఉన్న 50 డివిజన్లను 66కు పెంచుతూ డ్రాఫ్ట్ ప్రతిపాదనలు విడుదల చేసింది. సెప్టెంబర్ 11 వరకు దీనిపై అభ్యంతరాలు, సూచనలు స్వీకరించి, సెప్టెంబర్ 14న తుది నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. ఈ కొత్త నిబంధనలు, మార్గదర్శకాల ఆధారంగానే రాష్ట్రంలో రానున్న పురపాలక ఎన్నికల ప్రక్రియ జరగనుంది

# ఉద్యోగులకు వరాల జల్లు

**ఉద్యోగ సంఘాలతో సీఎం చంద్రబాబు సమావేశం**

**పలు కీలక డిమాండ్లకు సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం**

**12వ పీఆర్సీ ఏర్పాటుకు, రెండు డీఏల విడుదలకు అంగీకారం**

**సరెండర్ లీవులు, అదనపు పెన్షన్ క్వాంటంపై కీలక నిర్ణయాలు**

**ప్రభుత్వంపై ఏటా రూ. 2880 కోట్ల అదనపు భారం**



**అమరావతి సెప్టెంబర్:05 (ప్రజావినికిడి):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులకు ముఖ్యమంత్రి చంద్రబాబు శుభవార్త అందించారు. ఉద్యోగులు ప్రభుత్వంలో భాగమని, వారికి అన్ని విధాలా అండగా నిలుస్తామని స్పష్టం చేసిన ఆయన, వారి దీర్ఘకాలిక డిమాండ్లపై సానుకూలంగా స్పందించారు. శనివారం వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో సమావేశమైన సీఎం, పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ నిర్ణయాల ద్వారా ప్రభుత్వంపై ఏటా రూ.2,880 కోట్ల అదనపు భారం పడనుందని సీఎం కార్యాలయం వెల్లడించింది.

**ఉద్యోగ సంఘాల నేతలతో జరిగిన చర్చల అనంతరం ప్రభుత్వం తీసుకున్న ముఖ్య నిర్ణయాలు ఇవే:**

12వ పీఆర్సీ): ఉద్యోగులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న 12వ వేతన సవరణ సంఘం (పీఆర్సీ) నియామకానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదం తెలిపారు. డీఏల చెల్లింపు: 2024 జులై 1, 2025 జనవరి 1 తేదీలకు చెందిన రెండు కరువు భత్యం (డీఏ) బకాయిలను 2026 అక్టోబర్ 1 నుంచి చెల్లించాలని నిర్ణయించారు. సరెండర్ లీవులు: 2022 సంవత్సరానికి సంబంధించిన సరెండర్ లీవుల మొత్తాన్ని వచ్చే సంక్రాంతి నాటికి ఉద్యోగుల ఖాతాల్లో జమ చేయడానికి అంగీకరించారు. పోలీసులకు అదనపు లీవ్: పోలీసు సిబ్బందికి ఒక అదనపు సరెండర్ లీవ్‌ను ఈ దసరా పండుగకు చెల్లించాలని నిర్ణయం తీసుకున్నారు.

అదనపు పెన్షన్: అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్‌ను 2027 జనవరి నుంచి అమలు చేయనున్నారు. దీని ప్రకారం, 70 ఏళ్లు దాటిన వారికి 10 శాతం, 75 ఏళ్లు దాటిన వారికి 15 శాతం అదనపు పెన్షన్ లభిస్తుంది.

ఉద్యోగుల ఆరోగ్య పథకం (జుూ): ఈహెచ్ఎస్‌ను మరింత పటిష్ఠం చేయాలని, వచ్చే నెల నుంచే ప్రతినెలా బిల్లుల చెల్లింపులను ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్‌కు ప్రభుత్వం నేరుగా చెల్లించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో ఉద్యోగ సంఘాల నేతలు తమ సమస్యలను సీఎం దృష్టికి తీసుకురాగా, ఆయన సానుకూలంగా స్పందించారు. ఉద్యోగుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. ఈ మేరకు తీసుకున్న నిర్ణయాలను ముఖ్యమంత్రి కార్యాలయం సోషల్ మీడియా ద్వారా అధికారికంగా ప్రకటించింది. దీంతో ప్రభుత్వ ఉద్యోగుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

### గత పాలకుల నిర్వాకం వల్ల పెళ్లిళ్లను కూడా వాయిదా వేసుకున్నాం: ఏపీ ఉద్యోగులు

**ప్రభుత్వానికి పూర్తి సహకారం అందిస్తామని ఉద్యోగుల హామీ**

గత ప్రభుత్వ హయాంలో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడ్డామని, కనీసం పీఎఫ్ లోన్లు కూడా మంజూరు చేయకుండా వేధించడంతో పిల్లల పెళ్లిళ్లు వాయిదా వేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని ప్రభుత్వ ఉద్యోగ సంఘాల నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, ముఖ్యమంత్రి చంద్రబాబు తమ సమస్యల పరిష్కారంపై సానుకూలంగా స్పందించి, కీలక హామీలకు ఆమోదం తెలపడంతో వారిలో హర్షం వ్యక్తమవుతోంది.

శనివారం సీఎం క్యాంప్ కార్యాలయంలో జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లోని ఉద్యోగ సంఘాల నేతలతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యారు. ఈ భేటీలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు కీలక సమస్యలపై చర్చించారు. సుదీర్ఘకాలంగా పెండింగులో ఉన్న 12వ వేతన సవరణ సంఘం (పీఆర్సీ) ఏర్పాటుకు సీఎం ఆమోదం తెలిపారు. దీంతో పాటు, బకాయిపడ్డ నాలుగు డీఏలలో రెండింటిని వెంటనే విడుదల చేసేందుకు అంగీకరించారు. మరికొన్ని ముఖ్యమైన పెండింగ్ అంశాల పరిష్కారానికి కూడా ముఖ్యమంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.

ఈ నిర్ణయాలపై ఉద్యోగ సంఘాల నేతలు హర్షం వ్యక్తం చేశారు. తమ సమస్యల పట్ల ప్రభుత్వం చూపిన సానుకూలతకు కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వం రిటైర్మెంట్ ఉద్యోగులకు మేలు చేసే అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్‌ను రద్దు చేసిందని, దానిని కూటమి ప్రభుత్వం పునరుద్ధరించడంపై ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో (పీఎస్‌యూ) పనిచేసే ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును పెంచే నిర్ణయాన్ని కూడా స్వాగతించారు. రాష్ట్రం ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని తాము అర్థం చేసుకోగలమని ఉద్యోగ సంఘాల నేతలు అన్నారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో రాష్ట్రాభివృద్ధికి, ప్రభుత్వానికి తమ సంపూర్ణ సహకారాన్ని అందిస్తామని వారు ముఖ్యమంత్రికి హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రితో పాటు మంత్రులు పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, ఆర్థిక శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మహమ్మద్ షమీని ధీటుగా ఎదుర్కొంటాం




## • సౌత్ జోన్ కెప్టెన్ తిలక్ వర్మ వెల్లడి

దులీప్ ట్రోఫీ 2026 ఫైనల్ కోసం అన్ని విధాల సిద్ధమయ్యామని సౌత్ జోన్ కెప్టెన్ తిలక్ వర్మ తెలిపాడు. మహమ్మద్ షమీని సమర్థవంతంగా ఎదుర్కొంటామని ధీమా వ్యక్తం చేశాడు. ఆదివారం చెన్నై వేదికగా ప్రారంభమయ్యే దులీప్ ట్రోఫీ ఫైనల్లో ఇషాన్ కిషన్ సారథ్యంలో ఈస్ట్ జోన్‌తో సౌత్ జోన్ అమీతుమీ తేల్చుకోనుంది. ఈ మ్యాచ్ నేపథ్యంలో శనివారం మీడియా సమావేశంలో పాల్గొన్న తిలక్ వర్మ.. సౌత్ జోన్ తరఫున కేఎల్ రాహుల్ ఆడటం లేదని స్పష్టం చేశాడు. దేవదత్ పడిక్కల్‌తో పాటు సిరాజ్ బరిలోకి దిగుతున్నారని చెప్పాడు. 'సీనియర్ పేసర్ మహమ్మద్ షమీని అడ్డుకునేందుకు సిద్ధంగానే ఉన్నాం. ఈ మ్యాచ్ రసవత్తరంగానే ఉండబోతుంది. గత మ్యాచ్‌లో షమీ ఎలా బౌలింగ్ చేశాడో మేం గమనించాం. బ్యాటర్లను ఇబ్బంది పెడుతూ లైన్ అండ్ లెంగ్త్‌తో కట్టడి చేసేందుకు ప్రయత్నిస్తాడు. అతని బౌలింగ్‌ను ఎదుర్కొని సత్తా చాటుతాం. కేఎల్ రాహుల్ ఈ మ్యాచ్ ఆడటం లేదు.'అని తిలక్ వర్మ తెలిపాడు. 54 ఏళ్ల తర్వాత దులీప్ ట్రోఫీ ఫైనల్లో సౌత్ జోన్, ఈస్ట్ జోన్ తలపడుతున్నాయి. ఈ ఇరు జట్లు దులీప్ ట్రోఫీ ఫైనల్లో తలపడటం ఇది రెండోసారి మాత్రం. చివరి సారిగా 1970-71 సీజన్‌లో ముంబైలోని బ్రాబోర్న్ స్టేడియంలో తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో సౌత్ జోన్ 10 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఓవరాల్‌గా సౌత్ జోన్ దులీప్ ట్రోఫీ ఫైనల్ చేరడం ఇది 24వ సారి. ఇప్పటి వరకు సౌత్ జోన్ 13 టైటిళ్లు గెలిచింది. మరోవైపు 13 ఏళ్ల తర్వాత ఫైనల్ చేరిన ఈస్ట్ జోన్.. చివరి సారిగా 2012-13 సీజన్‌లో టైటిల్ పోరుకు అర్హత సాధించింది. ఇప్పటి వరకు 8 సార్లు ఫైనల్ చేరిన ఈస్ట్ జోన్ రెండు టైటిళ్లు మాత్రమే గెలిచింది. ఈ ఫైనల్ మ్యాచ్‌కు చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ హాజరుకానున్నాడు. అతని పదవీకాలంపై ఇటీవల పెద్ద చర్చే జరిగింది. అక్టోబర్ 4 వరకు ఉన్నప్పటికీ.. వచ్చే ఏడాది ప్రపంచకప్ వరకు పొడిగించే అవకాశం ఉంది. ఈ విషయంపై చెన్నైలో బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా-అగార్కర్ మధ్య సమావేశం జరగనుంది. ఇటీవల బీసీసీఐ నిర్వహించిన రివ్యూ మీటింగ్‌కు అగార్కర్ హాజరు కాలేదు. వ్యక్తిగత కారణాల వల్ల అతను ఈ మీటింగ్‌కు దూరంగా ఉన్నాడు. ఆసియా గేమ్స్ కోసం నెట్ బౌలర్లను ఎంపిక చేయనున్నారు. మయాంక్ యాదవ్, కార్తిక్ త్యాగితో పాటు మోహ్‌సిన్ ఖాన్‌కు అవకాశం రానుంది.

# సీఎస్కే కెప్టెన్ మార్పు తప్పదా?




జట్టు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రస్తుత సారథి రుతురాజ్ గైక్వాడ్‌ను తప్పించి, వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్‌కు పగ్గాలు అప్పగించాలని ఫ్రాంచైజీకి సూచించారు. గత మూడు సీజన్లుగా చెన్నై సూపర్ కింగ్స్ వరుసగా ప్లేఆఫ్స్ అర్హత సాధించడంలో విఫలమైంది. మరోవైపు 2026 సీజన్‌లో కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ వ్యక్తిగత ప్రదర్శన కూడా తీవ్ర విమర్శలకు దారితీసింది. పవర్‌ప్లేలో అత్యంత తక్కువ స్ట్రైక్ రేట్ నమోదు చేసిన బ్యాటర్‌గా నిలిచిన రుతురాజ్, 28 సగటుతో కేవలం 337 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఈ క్రమంలో శాంసన్ జట్టులోకి రావడంతో నాయకత్వ బాధ్యతలు ఆయనకే అప్పగించాలనే డిమాండ్లు బలంగా వినిపిస్తున్నాయి. సీఎస్కే ఎప్పుడూ స్థిరత్వానికి ప్రాధాన్యమిస్తుందని, తొందరపాటు నిర్ణయాలు తీసుకోదని గుర్తుచేసిన రమేశ్.. తాజా పరిస్థితుల దృష్ట్యా మార్పు అనివార్యమని పేర్కొన్నారు. తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా మాట్లాడిన ఆయన.. "కెప్టెన్సీ మార్పు అవసరమా లేదా అనే అంశంపై సీఎస్కే పలు ప్రత్యామ్నాయాలను పరిశీలిస్తున్నట్లు కనిపిస్తోంది. సంజూ శాంసన్ ఒక అద్భుతమైన టీమ్ ప్లేయర్ కాబట్టి అతడి పేరును తప్పక పరిగణనలోకి తీసుకోవాలి. ఒకవేళ కెప్టెన్సీని మార్చాలనుకుంటే శాంసన్‌కు ప్రాధాన్యత ఇవ్వాలి. ఐపీఎల్‌లో 66 మ్యాచ్‌లకు సారథ్యం వహించిన సంజూ 33 విజయాలు సాధించి, 50 శాతం విజయాల రేటును కలిగి ఉన్నాడు. అతని కెప్టెన్సీలోనే రాజస్థాన్ రాయల్స్ ఫైనల్‌కు చేరడంతో పాటు మరోసారి ప్లేఆఫ్స్‌కు చేరుకుంది. అయితే కేవలం సంజూను కెప్టెన్ చేసినంత మాత్రాన ట్రోఫీ గెలవలేరు, జట్టులో మరికొన్ని అంశాలను కూడా మార్చాల్సి ఉంది" అని విశ్లేషించారు. మరోవైపు మాజీ క్రికెటర్ సుబ్రమణ్యం బద్రీనాథ్ కూడా గతంలో ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. "రుతురాజ్ నుంచి కెప్టెన్సీ బాధ్యతలను తప్పిస్తే అతడు బ్యాటర్‌గా మరింత స్వేచ్ఛగా, మెరుగ్గా రాణించగలడు. అతనిపై నుంచి నాయకత్వ భారాన్ని తొలగించడం ఎలాంటి కఠిన నిర్ణయం కాదు. అది ఆటగాడితో పాటు ఫ్రాంచైజీకి కూడా మేలు చేస్తుంది" అని బద్రీనాథ్ పేర్కొన్నారు.

# ఏడుగురు ఆటగాళ్ళపై పాకిస్థాన్ వేటు




ఇంగ్లండ్ జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో పాకిస్థాన్ జట్టు చిత్తుగా ఓడిపోయింది. దీంతో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు జట్టు ప్రక్షాళనకు శ్రీకారం చుట్టింది. ఇందులోభాగంగా, జట్టులో పెను మార్పులకు శ్రీకారం చుడుతూ, ఏకంగా ఏడుగురు ఆటగాళ్ళపై వేటు వేసింది. ఇంగ్లండ్‌తో లార్డ్స్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో పాక్ జట్టు 194 పరుగుల తేడాతో చిత్తుగా ఓడిపోయింది. దీంతో సిరీస్ మధ్యలోనే సమూల మార్పులు చేపడుతూ ఏకంగా ఏడుగురు ఆటగాళ్లను జట్టు నుంచి తప్పించింది. అలాగే, రెడ్-బాల్ కోచింగ్ సిబ్బందిపై కూడా వేటు వేసింది. వికెట్ కీపర్ మహమ్మద్ రిజ్వాన్, ఓపెనర్ ఇమామ్-ఉల్-హక్, పరిమిత ఓవర్ల క్రికెట్ మాజీ కెప్టెన్ సల్మాన్ అలీ ఆఘాతో పాటు అలీ ఉస్మాన్, అమీర్ జమాల్, ముహమ్మద్ అవైస్ జాఫర్, ఖుర్రం షాజాద్లను జట్టు నుంచి విడుదల చేస్తున్నట్లు పీసీబీ ప్రకటించింది. వీరి స్థానంలో ఏడుగురు కొత్త ఆటగాళ్లను ఎంపిక చేసింది. వీరిలో సైమ్ అయూబ్, అబ్దుల్లా ఫజల్లకు టెస్ట్ అనుభవం ఉండగా, అరాఫత్ మిన్హాస్, మహమ్మద్ ఇమ్రాన్ జూనియర్, సాద్ బేగ్, మహమ్మద్ ఇమ్రాన్, రజావుల్లాలకు తొలిసారిగా టెస్ట్ జట్టులో చోటు లభించింది. ఆటగాళ్లపైనే కాకుండా కోచింగ్ సిబ్బందిలోనూ మార్పులు చేసింది. టెస్ట్ క్రికెట్ హెడ్ కోచ్ సర్ఫరాజ్ అహ్మద్, బౌలింగ్ కోచ్ ఉమర్ గుల్‌ను బాధ్యతల నుంచి తప్పించింది. వారి స్థానంలో ఈ పర్యటన ముగిసే వరకు వైట్-బాల్ కోచ్ మైక్ హెసన్, యాష్లే నోఫ్కేలకు అదనపు బాధ్యతలు అప్పగించింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో పాకిస్థాన్ ఇప్పటికే 0-2తో వెనుకబడగా.. ఆటగాళ్ల పేలవ ఫామ్, గాయాల వివాదాలే ఈ మార్పులకు ప్రధాన కారణమని తెలుస్తోంది. కాగా, ఇరు జట్ల మధ్య మూడో టెస్ట్ మ్యాచ్ ఈ నెల 9వ తేదీ నుంచి ప్రారంభంకానుంది.




# జోనల్ సవాల్

### టైటిల్ వేటలో తిలక్ వర్మ, ఇషాన్ కిషన్

### నేటి నుంచి దులీప్ ట్రోఫీ ఫైనల్

చెన్నై : దేశవాళీ క్రికెట్‌సర్క్యూట్‌లో జోనల్ సవాల్‌కు రంగం సిద్ధమైంది. దులీప్ ట్రోఫీ ఫైనల్లో సౌత్ జోన్, ఈస్ట్ జోన్‌లు తాడోపేడో తేల్చుకునేందుకు సై అంటున్నాయి. తిలక్ వర్మ సారథ్యంలో సౌత్ జోన్ టైటిల్ ఫేవరేట్‌గా బరిలోకి దిగుతుండగా.. భారత ఆటగాళ్లు దేవదత్ పడిక్కల్, మహ్మద్ సిరాజ్ చేరికతో ఆ జట్టు అవకాశాలు మరింత పెరిగాయి. ఇషాన్ కిషన్ కెప్టెన్సీలో ఈస్ట్ జోన్ 2013 తర్వాత తొలిసారి దులీప్ ట్రోఫీపై కన్నేసింది. యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ, వెటరన్ పేసర్ మహ్మద్ షమి ఈస్ట్ జోన్ అవకాశాలను రెట్టింపు చేస్తున్నారు. మహ్మద్ షమి, శ్రేయాస్ గోపాల్‌కు ఫస్ట్ క్లాస్ కెరీర్‌లో ఇది వందో మ్యాచ్ కావటం విశేషం. **వైభవ్‌పైనే ఫోకస్** వైభవ్ సూర్యవంశీ ఐపీఎల్‌లో, భారత వైట్‌బాల్ క్రికెట్‌లో ప్రకంపనలు సృష్టించడానికి ముందు అతడి కెరీర్‌ను మలుపు తిప్పిన ఇన్నింగ్స్ ఆస్ట్రేలియా అండర్-19పై చెపాక్‌లో బాదినదే. 58 బంతుల్లోనే సెంచరీతో యూత్ టెస్టులో వైభవ్ రికార్డు నెలకొల్పాడు. దులీప్ ట్రోఫీ ఫైనల్లో ఈస్ట్ జోన్ నుంచి బరిలోకి దిగుతున్న వైభవ్ మళ్లీ ఆ తరహా విధ్వంసక ఇన్నింగ్స్‌పై గురిపెట్టాడు. శనివారం ప్రాక్టీస్ సెషన్లోనూ సూర్యవంశీ తనదైన శైలిలోనే రెచ్చిపోతూ సాధన చేయటం గమనార్హం. ఇటీవల శ్రీలంకతో టెస్టు సిరీస్‌లో వరుస సెంచరీలు సాధించిన దేవదత్ పడిక్కల్ సౌత్ జోన్ నుంచి బరిలోకి దిగుతున్నాడు. భీకర ఫామ్‌లో ఉన్న పడిక్కల్‌ను ఈస్ట్ బౌలర్లు ఏ మేరకు నిలువరిస్తారో చూడాలి. కెఎల్ రాహుల్ సౌత్ జోన్ తుది జట్టులో ఆడటం లేదని కెప్టెన్ తిలక్ వర్మ తెలిపాడు. మహ్మద్ సిరాజ్ మరో హైదరాబాదీ పేసర్ సీవీ మిలింద్ సౌత్ జోన్ తరఫున పేస్ బాధ్యతలు తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. దులీప్ ట్రోఫీ ఫైనల్ ఉదయం 9.30 గంటలకు ఆరంభం కానుంది.

# ప్రిన్స్ యాదవ్ పై బీసీసీఐ ఫోకస్!



ఇండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా రీఎంట్రీపై ఇంకా సస్పెన్స్ కొనసాగుతోంది. బీసీసీఐ మెడికల్ టీమ్ నుంచి అతడికి ఇప్పటివరకు ఫిట్‌నెస్ క్లియరెన్స్ రాలేదు. రాబోయే అఫ్గానిస్థాన్ టీ20 సిరీస్, 2026 ఏషియన్ గేమ్స్ కోసం ఎంపిక చేసిన స్క్వాడ్స్‌లో బుమ్రా పేరు ఉన్నా, అతడి పాల్గొనడం ఫిట్‌నెస్‌పై ఆధారపడి ఉంటుందని సమాచారం. ఇంగ్లాండ్‌తో జూలై 16న జరిగిన రెండో వన్డేలో బుమ్రా మోకాలికి మరోసారి ఇబ్బంది ఎదురైనట్లు తెలుస్తోంది. ఇప్పటికే కొంతకాలంగా వేధిస్తున్న మోకాలి సమస్య మరింత పెరిగినట్లు సమాచారం. ఆ మ్యాచ్ తర్వాత అతడు బౌలింగ్ చేయలేదు. ప్రస్తుతం రికవరీ ప్రక్రియ కొనసాగుతోంది. తను టీమిండియా లోకి ఎప్పుడు వస్తాననేది మిలియన్ డాలర్ ప్రశ్నగా మారింది. బుమ్రా రీఎంట్రీ తేదీపై స్పష్టత లేకపోవడంతో సెలెక్టర్లు బ్యాకప్ ప్లాన్‌పై దృష్టి పెట్టినట్లు తాజా నివేదిక పేర్కొంది. ఈ క్రమంలో పేసర్ ప్రిన్స్ యాదవ్‌ను ప్రాబబుల్ బ్యాకప్‌గా గుర్తించినట్లు సమాచారం. బుమ్రాతో పాటు నితీశ్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, హర్షిత్ రాణా కూడా ఫిట్‌నెస్ పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలుస్తోంది. వీరికి వారం రోజుల పాటు మ్యాచ్ సిమ్యులేషన్ టెస్టులు నిర్వహించే అవకాశం ఉంది. ఈ పరీక్షల్లో ఫిట్‌నెస్ నిరూపించుకున్న తర్వాత సెప్టెంబర్ 10న ఢిల్లీ చేరే టీమ్‌తో కలిసే అవకాశం ఉంటుందని బోర్డు వర్గాలు పేర్కొంటున్నాయి.బుమ్రా విషయంలో టీమ్ మేనేజ్‌మెంట్ వ్యవహరిస్తున్న తీరుపై మాజీ ఇండియా బ్యాటర్ సుబ్రమణ్యం బద్రీనాథ్ అసంతృప్తి వ్యక్తం చేశాడు. గత ఏడాది జనవరిలో బుమ్రాకు ఎదురైన వెన్ను గాయం తర్వాత అతడి వర్క్‌లోడ్‌ను జాగ్రత్తగా మేనేజ్ చేస్తున్నా, వరుసగా ఫిట్‌నెస్ సమస్యలు రావడం ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నాడు. బుమ్రా విషయంలో నిర్ణయాలు తీసుకునేది కెప్టెన్, కోచ్, సెలెక్టర్లేనని, అయినప్పటికీ తను టీమిండియాలో రెగ్యులర్ గా ఆడటం లేదని బద్రీనాథ్ అన్నాడు. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కేవలం ఆటగాడి శారీరక పరిస్థితి, అతడు ఏ మ్యాచ్‌లకు ఆడే స్థితిలో ఉన్నాడో సమాచారాన్ని మాత్రమే అందిస్తుందని తెలిపాడు. బుమ్రా ఒక్కడే కాదు. నితీశ్ కుమార్ రెడ్డి, హర్షిత్ రాణా, వాషింగ్టన్ సుందర్, సాయి సుదర్శన్ కూడా ప్రస్తుతం గాయాల కారణంగా ఆటకు దూరంగా ఉన్నారు. దీంతో కీలక సిరీస్‌లకు ముందు ఇండియా టీమ్ ఫిట్‌నెస్ పరిస్థితిపై ఆసక్తి నెలకొంది. మరోవైపు ప్రపంచకప్ మరో ఏడాది మాత్రమే సమయం ఉండటంతో బుమ్రా ఫిట్ నెస్ సాధించకపోవడం, తరచూ గాయపడుతుండటంపై భారత అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# క్రికెట్ పిచ్‌పై భారత్ జపాన్ ఫ్రెండ్ షిప్..

భారత్, జపాన్ దేశాల మధ్య 75 సంవత్సరాల ద్వైపాక్షిక దౌత్య సంబంధాల వేడుకలను పురస్కరించుకుని ఇరు దేశాల పురుషుల జట్లు ప్రత్యేక అంతర్జాతీయ టీ20 మ్యాచ్ లో పాల్గొననున్నాయి. ఈ మ్యాచ్ కోసం 'సుజుకి కప్' ను నిర్వహించనున్నట్లు జపాన్ క్రికెట్ అసోసియేషన్ (జేసీఏ), భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) సంయుక్తంగా అధికారిక ప్రకటన చేశాయి. జపాన్‌లోని తోచిగి ప్రిఫెక్చర్‌లో ఉన్న సానో ఇంటర్నేషనల్ క్రికెట్ గ్రౌండ్ వేదికగా సెప్టెంబర్ 22న ఈ చారిత్రాత్మక పోరును నిర్వహించనున్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, జపాన్ ప్రధాని సనాయ్ తకైచిల మధ్య జరిగిన ద్వైపాక్షిక శిఖరాగ్ర సమావేశంలో కుదిరిన ఒప్పందం మేరకు 'స్పోర్ట్ 75' పేరుతో ఈ క్రీడా సంబంధాల కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. 2036 ఒలింపిక్స్, పారాలింపిక్స్ ఆతిథ్య హక్కుల కోసం ఇండియా చేస్తున్న ప్రయత్నాలకు కూడా ఈ భాగస్వామ్యం ఊతమివ్వనుంది. ఆ సమయంలో జపాన్ వేదికగా జరిగే ఏషియన్ గేమ్స్ లో పాల్గొనే భారత పురుషుల జట్టులోని స్టార్ క్రికెటర్లు వైభవ్ సూర్యవంశీ, శ్రేయస్ అయ్యర్ వంటి ఆటగాళ్లు ఈ చారిత్రక మ్యాచ్ లో బరిలోకి ఆడనున్నారు. ఈ విశేష సందర్భంపై బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా స్పందిస్తూ, "ఈ అరుదైన మ్యాచ్ లో భాగస్వామి కావడం బీసీసీఐకి ఎంతో సంతోషాన్నిస్తోంది. భారత జట్టు సరికొత్త గడ్డపై అడుగుపెట్టడానికి, జపాన్ తో పాటు తూర్పు ఆసియా ప్రాంతంలో క్రికెట్ ను మరింత ప్రాచుర్యంలోకి తీసుకురావడానికి ఇదొక గొప్ప అవకాశం. ఇరు దేశాల మధ్య ఉన్న చిరకాల మైత్రికి ఈ మ్యాచ్ మరింత వన్నె తెస్తుంది. సంప్రదాయ క్రికెట్ దేశాలకు ఆవల కూడా ఆటను విస్తరించడం ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ బోర్డుగా బీసీసీఐ బాధ్యత" అని తెలిపారు. ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్ జట్టును జపాన్ హోమ్ గ్రౌండ్‌కు ఆహ్వానించడం తమ అసోసియేషన్‌కు దక్కిన గౌరవమని జపాన్ క్రికెట్ అసోసియేషన్ సీఈవో నవోకి అలెక్స్ మియాజీ పేర్కొన్నాడు. "భారత క్రికెట్ అభిమానుల ఉత్సాహాన్ని స్వాగతించడానికి మేం సిద్ధంగా ఉన్నాం. జపాన్ ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో స్టేడియానికి వచ్చి ఆటను ఆస్వాదించి మా జట్టును ప్రోత్సహించాలి" అని అతడు వ్యాఖ్యానించాడు. ఈ ప్రత్యేక పోరు ద్వారా ఈస్ట్ ఆసియా మార్కెట్ లో క్రికెట్ క్రేజ్ ను పెంచడానికి బీసీసీఐ, జేసీఏ పక్కా ప్రణాళికలతో ముందుకు సాగుతున్నాయని తెలుస్తోంది. రాబోయే కాలంలో జపాన్ లో క్రికెట్ మౌలిక వసతులను మరింత అభివృద్ధి చేసేందుకు బీసీసీఐ సాంకేతిక సహకారాన్ని కూడా అందించనుంది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# నాని సినీ ప్రయాణానికి 18 ఏళ్లు..

## ఫ్యాన్స్‌కు నేచురల్ స్టార్ స్వీట్ మెసేజ్




హీరో నాని సినీ ప్రయాణం 18 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా అభిమానులు, ప్రేక్షకులకు అతడు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపాడు. వారి ప్రేమను ఎప్పుడూ తేలిగ్గా తీసుకోలేదని చెప్పారు. ఇకపై కూడా అలా చేయబోనని స్పష్టం చేశాడు.

"18 ఏళ్లు.. అధికారికంగా సినిమాల్లో పెద్దవాడినయ్యా" అంటూ నాని 'ఎక్స్'లో పోస్టు చేశాడు. "మీ ప్రేమను ఎప్పుడూ తేలిగ్గా తీసుకోలేదు.. ఇకపై కూడా తీసుకోబోను" అని రాసుకొచ్చాడు.


నాని హీరోగా పరిచయమైన తొలి చిత్రం 'అష్టా చమ్మా'. మోహనకృష్ణ ఇంద్రగంటి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా 2008 సెప్టెంబర్ 5న విడుదలైంది. అప్పటి నుంచి నటుడిగా మొదలైన నాని ప్రస్థానం హీరోగా, నిర్మాతగా ఎదిగే స్థాయికి చేరింది.

ప్రస్తుతం నాని శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'ది ప్యారడైజ్'లో నటిస్తున్నాడు. ఎస్ఎల్‌వీ సినిమాస్ నిర్మిస్తున్న ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్ సెప్టెంబర్ 24న ప్రేక్షకుల ముందుకు రానుంది. తొలుత మార్చి 26న విడుదల చేయాలని నిర్ణయించారు. ఆ తర్వాత ఆగస్టు 21కి మార్చారు. చివరగా సెప్టెంబర్ 24కు వాయిదా వేశారు.

ఇటీవల విడుదలైన టీజర్ సినిమాపై అంచనాలను పెంచింది. రక్తంతో తడిసిన లుక్‌లో నాని కనిపించడం అభిమానుల్లో ఆసక్తి పెంచింది. రెండు జడలతో కనిపిస్తూ.. చేతిలో బ్లేడ్‌లతో చేసిన గొలుసుతో నాని కనిపించే సన్నివేశాలు టీజర్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అణచివేతకు గురైన ప్రజలు తిరుగుబాటు చేయడం చుట్టూ కథ సాగుతుందనే సంకేతాలు టీజర్ ఇచ్చింది. ఇందులో మోహన్‌బాబు ప్రతినాయకుడిగా కనిపించనున్నాడు. "ఈ దేశం ఎవరిది? మనది" అనే డైలాగ్‌లు టీజర్‌లో వినిపించాయి.

'ది ప్యారడైజ్' హిందీ, తెలుగు, తమిళం, ఇంగ్లిష్, స్పానిష్, బెంగాలీ, కన్నడ, మలయాళం భాషల్లో విడుదల కానుంది.

# ఆకట్టుకుంటున్న 'ఎపిక్' ట్రైలర్



బ్లాక్‌బస్టర్ హిట్ 'బేబీ' తర్వాత ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య జంటగా నటిస్తున్న కొత్త చిత్రం 'ఎపిక్ - ఫస్ట్ సెమిస్టర్'. యూత్‌ఫుల్ రొమాంటిక్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను చిత్రబృందం శుక్రవారం విడుదల చేసింది. '90ం' వెబ్ సిరీస్‌తో అందరి దృష్టిని ఆకర్షించిన ఆదిత్య హసన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండటంతో సినిమాపై మంచి అంచనాలు నెలకొన్నాయి.ట్రైలర్‌ను బట్టి చూస్తే, ఈ సినిమా లండన్ కాలేజీ నేపథ్యంలో సాగే ఓ అందమైన ప్రేమకథ అని స్పష్టమవుతోంది. ప్రేమ, స్నేహం, భావోద్వేగాలు, జీవితంలోని మలుపులతో కథనం సాగనుంది. "ఒక ప్రేమకథ.. ఎన్నో భావోద్వేగాలు.. పూర్తికాని ఓ అధ్యాయం" అనే కాన్సెప్ట్‌తో ఈ సినిమాను తీర్చిదిద్దినట్టు ట్రైలర్ ద్వారా తెలుస్తోంది. ఆనంద్, వైష్ణవి మధ్య కెమిస్ట్రీ మరోసారి ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉంది. వారిద్దరి మధ్య వచ్చే సన్నివేశాలు సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి.ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై నాగవంశీ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. హేషమ్ అబ్దుల్ వాహబ్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పాటలకు శ్రోతల నుంచి అద్భుతమైన స్పందన లభించింది. తాజాగా విడుదలైన ట్రైలర్‌తో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 11న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.




# పాపరాజీపై సల్మాన్ ఆగ్రహం

బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ మరోసారి పాపరాజీపై తన అసహనాన్ని ప్రదర్శించాడు. ప్రముఖ రియాలిటీ షో 'బిగ్ బాస్ 20' సెట్స్‌లో ఓ ఫొటోగ్రాఫర్‌పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశాడు. 'ఇది నీ పని కాదు' అంటూ ఫొటోగ్రాఫర్‌కు చురకలంటించారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సెప్టెంబర్ 6న ప్రారంభం కానున్న బిగ్ బాస్ 20 షో ప్రీమియర్ ఎపిసోడ్ షూటింగ్ శుక్రవారం సాయంత్రం జరిగింది. ఈ సందర్భంగా కౌబాయ్ తరహా దుస్తుల్లో స్టేజ్‌పైకి వచ్చిన సల్మాన్‌ను ఫొటోలు తీసేందుకు పాపరాజీలు పోటీ పడ్డారు. ఈ క్రమంలో కొందరు ఫొటోగ్రాఫర్లు ఆయన్ను 'బాబా' అని పిలుస్తూ ఫొటోలకు పోజులివ్వమని కోరారు.

దీంతో సల్మాన్ ఒక్కసారిగా అసహనానికి గురయ్యారు. "బాబా? యహ్ తేరా కామ్ నహీ హై. ముఝే కెమెరా కే ఆగే ఆనే కీ కోయీ జరూరత్ నహీ హై" (బాబా? ఇది నీ పని కాదు. నేను కెమెరా ముందుకు రావాల్సిన అవసరం లేదు) అంటూ తీవ్రంగా స్పందించాడు. వారు పదేపదే "ఫొటోస్.. ఫొటోస్.." అని అడగడంతో మరింత విసుక్కున్నాడు.

సల్మాన్‌కు, పాపరాజీలకు మధ్య పలుమార్లు ఇలాంటి ఘటనలు జరిగాయి. అయితే, ఈ వాగ్వివాదం తర్వాత సల్మాన్ కొందరు ఫొటోగ్రాఫర్లతో కలిసి ఫొటోలకు పోజులిచ్చినట్లు కూడా తెలుస్తోంది. మరోవైపు, ఆయన తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో బిగ్ బాస్ 20 సెట్ నుంచి కొన్ని ఫొటోలను పంచుకున్నాడు.



# జోరు పెంచిన ఖుషీ కపూర్..

## జెన్ జీ కి బెస్ట్ చాయిస్!

దివంగత నటీమణి, అందాలతార శ్రీదేవి చిన్న కూతురుగా సినీ ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది ఖుషీ కపూర్. ఈమె తన సోదరీ జాన్వీ కపూర్ రేంజ్ లో పాపులారిటీ సంపాదించుకోలేదు. కానీ ఈ మధ్యకాలంలో జెన్ జీ యువతను టార్గెట్ చేసుకొని చేస్తున్న పనులు , ఇస్తున్న ఫోజులు అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. అంతేకాదు ఈమెకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపును తెచ్చిపెడుతున్నాయి అనడంలో సందేహం లేదు. ప్రస్తుతం శ్రీదేవి గతంలో నటించిన మామ్ చిత్ర సీక్వెల్ మామ్ 2 లో తన దివంగత తల్లి శ్రీదేవి పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే .ముఖ్యంగా కరిష్మా తన్నాతో కలిసి ఖుషీ కపూర్ ఈ సినిమాలో నటిస్తోంది. ఒకవైపు ఆ సినిమా షూటింగ్లో బిజీగా ఉంటూనే..మరొకవైపు అద్భుతమైన ఫ్యాషన్ స్టోరీ తో ఆడియన్స్ ను ఆకట్టుకుంది. గ్రాజియా ఇండియా కవర్ పేజీపై భిన్నమైన ఆకృతులతో ఫోజులిచ్చి అభిమానులను మెస్మరైజ్ చేసింది . పైగా తన ట్రెండీ ఔట్ఫిట్ తో ఫ్యాషన్ ప్రియులను ఆకట్టుకుంది. ఫోటోషూట్ లో భాగంగా నాలుగు విభిన్నమైన లుక్స్ తో ఆడియన్స్ ముందుకు వచ్చిన ఈమె అందులో ఒకటి ఆలివ్ కలర్ సీక్విన్డ్ కార్డిగాన్ టాప్ ధరించి, దీనికి కాంబినేషన్లో వాల్యూమినస్ డెనిమ్ లాంగ్ స్కర్ట్ ధరించి అవుట్ ఫిట్ తో ఆకట్టుకుంది. మరో లుక్ లో ఓవర్ సైజ్డ్ డెనిమ్ జాకెట్ ధరించి.. దీనికి కింద బ్లూ షర్ట్ పై వైట్ కలర్ చెక్స్ కలిగిన షర్టు ధరించింది. పైన బటన్స్ ఓపెన్ చేసి రెండు చేతులతో షర్టు పట్టుకున్న ఈమె.. దీనికి కాంబినేషన్లో డెనిమ్ ప్యాంట్ ధరించింది. తన మేకోవర్ ను ఫుల్ ఫీల్ చేసుకోవడానికి కలర్ఫుల్ డిజైన్ కలిగిన నెక్లెస్ ధరించింది.

# తెలుగు సినిమా చరిత్రలోనే అత్యంత పొడవైన టైటిల్

## ఈ పాట కోరినవారు నెమలిపాలెం నుండి రమ, జ్యోత్స్న, నందు, మురళి, కబీర్, ఢోల్ రవి మొదలగువారు'...

'ఆ నలుగురు', 'అందరి బంధువయా' వంటి హృద్యమైన చిత్రాలతో తెలుగు ప్రేక్షకుల్లో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న విలక్షణ దర్శకుడు చంద్ర సిద్ధార్థ్, మరో విభిన్నమైన కథాంశంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఆయన స్వీయ దర్శకత్వంలో, ఫిల్మోత్సవ్ బ్యానర్‌పై నిర్మించిన తాజా చిత్రం.. "ఈ పాట కోరినవారు నెమలిపాలెం నుండి రమ, జ్యోత్స్న, నందు, మురళి, కబీర్, ఢోల్ రవి మొదలగువారు". భారతీయ సినీ చరిత్రలోనే అత్యంత పొడవైన టైటిల్‌గా నిలుస్తున్న ఈ సినిమా సెప్టెంబర్ 18న విడుదల కానుంది. ఈ చిత్రం ఒక హై-కాన్సెప్ట్ సైకలాజికల్ మిస్టరీ మ్యూజికల్ మూవీగా రూపుదిద్దుకుంది. దివంగత ప్రముఖ రచయిత, దర్శకుడు మదన్ అందించిన కథతో ఈ సినిమాను చంద్ర సిద్ధార్థ్ తెరకెక్కించారు. గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన 'ఆ నలుగురు' క్లాసిక్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. సౌండ్ థెరపీ, బ్రెయిన్ మ్యాపింగ్, జ్ఞాపకాలు, అపరాధ భావన వంటి అంశాలను కథలో కీలక మలుపులుగా చూపిస్తూ, సంగీతం-మానవ మెదడు మధ్య ఉన్న సంబంధాన్ని ఆవిష్కరించే ప్రయత్నం చేశారు.

ఈ సందర్భంగా దర్శకుడు చంద్ర సిద్ధార్థ్ మాట్లాడుతూ, "ఈ కథ నా స్నేహితుడైన మదన్‌తో కలిసి చేయాలనుకున్న ప్రాజెక్ట్. ఇది ఆయన చివరిగా ప్లాన్ చేసిన సినిమా. ప్రతిరోజూ రాత్రి 10:30 గంటలకు ఒక రేడియో స్టేషన్ నుంచి ఒకే పాట ప్రసారమవుతుంది. ఆ




పాటను నెమలిపాలెం నుంచి కొందరు వ్యక్తులు కోరుతుంటారు. అదే ఈ సినిమా టైటిల్ వెనుక ఉన్న రహస్యం. ధ్వని, న్యూరోసైన్స్, ప్రేమ వంటి అంశాలతో ముడిపడిన ఈ సైకలాజికల్ థ్రిల్లర్ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇస్తుంది. ఇది ఒక ప్రయోగాత్మక ప్రయత్నం" అని వివరించారు.

ఈ చిత్రంలో హర్ష హీరోగా పరిచయం అవుతుండగా, అమైరా గోస్వామి, సుజనా రెడ్డి, ఇనాయా సుల్తానా, రవివర్మ, అశోక్‌వర్ధన్, రేఖా నిరోషా కీలక పాత్రలు పోషించారు. జే రెక్స్ సంగీతం అందించిన ఈ చిత్రంలో నాలుగు పాటలు ఉన్నాయి. మానవ సంబంధాలను సున్నితంగా ఆవిష్కరించే చంద్ర సిద్ధార్థ్, ఈసారి ఒక ఆధునిక థ్రిల్లర్‌తో ఎలాంటి మ్యాజిక్ చేస్తారోనని సినీ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613